నవతెలంగాణ
మెదక్
1
సోమవారం 22 జులై 2024 www.navatelangana.com

శిథిలావస్థలో వాటర్ ట్యాంకు

పట్టించుకోని అధికారులు
ఎక్కడ కూలిపోతుందోనని గ్రామస్తుల ఆందోళన
నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌లోకి నీటిని ఎక్కించాలి




నవతెలంగాణ-మిరుదొడ్డి

మండలంలోని మల్లుపల్లి గ్రామంలో వాటర్ ట్యాంకు పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో ఆ గ్రామ ప్రజలు ఎక్కడ కూలిపోతుందోనని ఆందోళన చెందుతున్నారు. వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరినా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. మల్లుపల్లి గ్రామంలో పాత వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరిన విషయాన్ని విషయాన్ని ఉన్నత అధికారులకు తెలిపినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో నూతనంగా వాటర్ ట్యాంక్‌ను నిర్మించిన ఉన్నతాధికారులు నీరును ట్యాంకులోకి ఎక్కించకుండా శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకులోకి ఎక్కించడం వలన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు తెలిపిన నిమ్మకు నేరెత్తినట్లు వివరిస్తున్నారని, ఇది సరికాదన్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను తొలగించి నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌కు నీరును ఎక్కించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్

నవతెలంగాణ-రామచంద్రాపురం



రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో గల ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా జరిగింది. రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల ఉత్సవంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు.



కుక్కల బెడద భయానకం



- వీధి కుక్కల ఆగడాలకు చెక్ పెట్టేది ఎప్పుడు
- చిన్నారులపై విధి కుక్కల దాడులు
- చిన్నాభిన్నం అవుతున్న కుటుంబాలు
- 30 మంది తీవ్ర గాయాలు,
- ప్రభుత్వాన్ని కమిటీ వేయాలన్న హైకోర్టు




నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఉమ్మడి మెదక్ జిల్లాలో వీధి కుక్కల దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. బాటసారులు, చిన్నారులపై విరుచుకుపడుతున్నాయి. విచక్షణ రహితంగా గాయాలు చేసి ప్రాణాలు తీస్తున్నాయి. విధి కుక్కల ఆగడాలకు పెద్దవారు సైతం పదుల సంఖ్యలో గాయాలై, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఈ వారం రోజులలో సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, ఆటు జంట నగరాలు హైదరాబాద్, సికింద్రాబాద్ లలో వీధి కుక్కల దాడిలో సుమారు ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో 30 మంది గాయాల పాలయ్యారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వీధి కుక్కల నియంత్రణకు కమిటీ వేయాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను అమలు పరచడంలో సీఎం రేవంత్ రెడ్డి నిమగ్నమయ్యారు. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందని చర్చించారు. అంతేకాకుండా నిర్లక్ష్యం వహించకుండా వీధి కుక్కల నియంత్రణకు వైద్యపరంగా మరి ఏ ఇతర చర్యలు తీసుకుంటే బాగుంటుందో వైద్యులతో సంప్రదింపులు చేయాలని అధికారులకు సూచించారు. వీధి కుక్కల ఆగడాలను నియంత్రించకపోతే మరెన్నో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నట్లు ప్రభుత్వం యోచిస్తోంది.

ఒక్కసారిగా విరుచుకుపడుతున్నాయి

గ్రామస్తులపై వీధి కుక్కలు ఒక్కసారిగా విరుచుకుపడు తున్నాయి. ఉదయం స్కూల్ కి వెళ్లే విద్యార్థులు, వీదిగుండా పోయే బాటసారి, బైక్ వెళ్లే వారిపై దాడికి దిగుతున్నాయి. గ్రామాల్లో, పట్టణాల్లో గుంపులు గుంపులుగా వీధికుక్కలు సంచరిస్తున్నాయి. చిన్న పెద్ద తేడా లేకుండా అందరిని గాయపరుస్తున్నాయి.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో...

మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 1, 2, 3, 4, 6, 8, 11, 15 వార్డులో పిచ్చి కుక్కలు గత కొన్ని రోజులుగా స్వైరవిహారం చేస్తున్నాయి. దారిన పోయే వారిని గాయపరుస్తున్నాయి. ఇటీవల అటు సైడ్ వెళుతున్న వారిని సుమారు 15 మందిపై పిచ్చి కుక్కలు విరుచుకు పడ్డాయి. ఈ ఘటనలో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికులు ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాద్ నారాయణగూడలోని ఆస్పత్రికి తరలించారు. ఆ సమయంలో మాజీ ఎఫ్డీసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రతి బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎదురు వచ్చిన వారిని చిన్నారులను సైతం వదలకుండా వీధి కుక్కలు దాడికి పాల్పడ్డాయి. గుంపులు గుంపులుగా వీధుల గుండా వీధి కుక్కలు తిరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ఇంత ప్రమాదం జరిగిందని, బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, వీధి కుక్కల బాధని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో లేకుండా చేయాలని వేడుకున్నారు. గతంలో వీధి కుక్కల బారినపడి వృద్ధులు గాయాలపాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. గతంలో ఉన్న మున్సిపల్ అధికారుల చొరవతో కుక్కల బెడద తగ్గిందని గుర్తు చేశారు. ఒకేరోజు 15 మందిపై విరుచుకుపడ్డ వీధి కుక్కల దాడిని చూసి గ్రామస్తులు పరుగులు తీశారు. ఎవరు అడ్డు వస్తే వారిపై విరుచుకుపడి గాయాలు చేశాయి. చేసేది ఏమీ లేక వారు కుక్కల బారి నుంచి ఎంత ప్రయత్నించినా అవి వదలడలేదు. యువకులు స్పందించి కర్రలతో కుక్కలను చెదరగొట్టారు.



చికెన్,మటన్ వ్యర్థలతో రెచ్చిపోతున్న కుక్కలు.

బుధ, ఆదివారాల్లో మున్సిపల్ పరిధిలో చికెన్, మటన్, షాపు యజమానులు వ్యాపారులు కొనసాగిస్తారు. చికెన్, మటన్ వ్యర్థాలను వీధుల్లోకి తీసుకు వచ్చిన వీధి కుక్కలు వాటిని రుచిగా భుజిస్తాయి. ఇదే అలవాటుగా మాంసం రుచి తెలిసిన వీధి కుక్కలు మనుషులను సైతం మాంసపు ముద్దలా గాయాలపాలు చేస్తున్నాయి. షాపు యజమానులు ఎంత జాగ్రత్తగా ఉన్నా వాటి పని అవి చేసుకుంటూ కడుపు నింపుకుంటున్నాయి. మిగతా రోజుల్లో మాంసం రుచి మరిగిన వీధి కుక్కలు చిన్నారులు, వృద్ధులపై దాడికి దిగుతున్నాయి. మున్సిపల్ అధికారులు చికెన్, మాంసం షాపుల వద్ద బుధ, ఆదివారాల్లో సిబ్బందితో నిబంధనలు పెట్టిస్తే వీధి కుక్కలు స్వైర విహారం కొంత తగ్గవచ్చు.

వీధి కుక్కల దాడిలో విగత జీవులుగా మారారు

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సర్దార్ ఖాన్



గత ఐదేళ్లుగా వీధి కుక్కల బెడద మున్సిపాలిటీలో చాలా ఉంది. ఈ విషయాన్ని మున్సిపల్ నాయకులు, అధికారులకు చెప్పాము. అప్పటి మందం నామమాత్రపు చర్యలు తీసుకున్నా సమస్యను మాత్రం నామరూపాలు లేకుండా చేయడంలో విఫలమయ్యారు. మూగజీవాలను హింసించడం తప్పే అయినా, ప్రజలను ఇబ్బంది పెట్టడం వల్ల ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి వారికి ఇబ్బందులు కాకుండా చూసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది. ఎవరికి ఏమైతే నాకేందిలే అని కాకుండా ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధి కుక్కల బెడద నుంచి గజ్వేల్ మున్సిపాలిటీకి విముక్తి కలిగించాలి. ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని నియమించింది. వీధి కుక్కల బెడద త్వరలోనే తీరబోతుందని అనుకుంటున్నా.

వీధి కుక్కల చెర నుంచి విముక్తి కలిగించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



మున్సిపాలిటీలో వీధి కుక్కల విహారాలు గతంలో కంటే చాలా పెరిగాయి. వాటి వీరంగానికి ఎంతోమంది అమాయకులు బలైపోయారు. వాటి కోపం ఉగ్రరూపం దాల్చి అమాయకుల ఉసురుతీస్తున్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో ఇది కుక్కల బారిన పడి గాయాల పాలైన బాధితులు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా నీది కుక్కల బాధ నుంచి శాశ్వత పరిష్కారం కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపి అమాయకులను కాపాడాలి. నిర్లక్ష్యం వహిస్తే నిండు ప్రాణాలు బలి తీసుకునేందుకు వీధి కుక్కలు వెనకాడే పరిస్థితులు లేవు. ఇప్పటికైనా స్థానిక నాయకులు అధికారులు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం పనిచేయాలి.

మల్లికార్జున్‌పల్లిలో బోనాల ఊరేగింపు



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని మల్లికార్జున్‌పల్లి గ్రామంలో ఆదివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పుచప్పుళ్ల మధ్య యువత డ్యాన్సులు, నృత్యాలతో ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండా గ్రామ దేవతల ఆలయాల వద్దకు వెళ్లి అమ్మవార్లకు బోనాలను సమర్పించారు.

పిడుగుపాటుతో కాడెద్దులు మృత్యువాత

నవతెలంగాణ-రాయపోల్




ప్రకృతి వైపరీత్యాల వలన తీవ్ర నష్టం వాటిల్లడం జరుగుతుంది. ప్రకృతికి ఎవరు అతీతులు కానప్పటికి ఆదివారం పిడుగుపాటుకు ఇరువురు రైతులకు చెందిన రెండు కాడెద్దులు మృత్యువాత పడ్డాయి. గత నాలుగు ఐదు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం తెల్లవారుజామున కురిసిన వర్షాలకు దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామానికి చెందిన మద్దెల సుధాకర్ అనే రైతు కు చెందిన ఎద్దు పిడుగుపాటుకు మృత్యువాత పడింది. ప్రతి రోజు మాదిరిగానే వ్యవసాయ పనులు పూర్తిచేసుకుని తన వ్యవసాయ పొలం వద్దనే ఎడ్లను పశువుల కొట్టంలో కట్టేసి వచ్చాడు. తిరిగి మళ్ళీ ఉదయం వ్యవసాయ పనుల కోసం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన రైతు అకస్మాత్తుగా పిడుగు పడి మృత్యువాత పడిన ఎద్దును చూసి తట్టుకోలేక కన్నీరు మున్నీరయ్యారు. అలాగే దౌల్తాబాద్ మండలం లింగాయపల్లి తాండకు చెందిన గగులోత్ లలిత-పీర్య దంపతులు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామ సమీపంలో వారి వ్యవసాయ పొలంలో ఉన్న పశువుల పాకపై పిడుగు పడటంతో వారి ఎద్దు కూడా అక్కడికక్కడే మృత్యువాతపడింది. దానితో ఒకే ఎద్దుతో వ్యవసాయం ఎలా చేసేది అంటూ బోరున విలపించారు. వ్యవసాయం చేయాలంటే ముఖ్యంగా ఎడ్లు ఎంతో అవసరమని అలాంటి ఎడ్లు ప్రకృతి వైపరీత్యం వల్ల పిడుగుపడి మృత్యువాత పడడం వల్ల ఆ రైతు కుటుంబాలు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఒక్కొక్క రైతు కుటుంబం సుమారు రూ.60 వేల చొప్పున నష్టపోయారు. కావున ఆ రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ - తూప్రాన్



తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని స్కూటీ ఢీకొనడంతో తీవ్రగా గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి శనివారం రాత్రి మృతి చెందాడు. తూప్రాన్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దగ్గరలో నాగోరావ్ హమ్మండ్లు రఫన్ వార్ (40) ఈ నెల 18వ తేదిన రోడ్డు దాటుతుండగా నర్సాపూర్ చౌరస్తా రోడ్డు వైపు నుంచి హైవే 44 బ్రిడ్జ్ వైపు వెళుతున్న టీఎస్ 08జీఎఫ్ 5033 నెంబర్ గల స్కూటీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగోరావ్ హమ్మండ్లుకు తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన నాగోరావ్ హాన్మండ్లు రఫన్ వార్‌ను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని గ్రామం డిగడి మంగబాడి, తాలూక కిన్వాల్,నాందేడ్ జిల్లాకు చెందిన హన్మండ్లు నాలుగు సంవత్సరాల క్రితం తూప్రాన్ పట్టణానికి బ్రతుకుదెరువు కోసం వచ్చి, వడ్డెర కూలి పనులు చేసుకుంటూ కుటుంబ సభ్యులతో జీవనం కొనసాగిస్తున్నారు. మృతుడి భార్య అనిత నాగోరావ్ రఫన్ వార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ ఎస్సై శివానంద తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చాలి

- అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-సంగారెడ్డి



అసెంబ్లీ ఎన్నికల్లో సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. అధికా రంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఏడు నెలల పాలన పూర్తయిందని.. కానీ ఇప్పటివరకు మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం హామీ మాత్రమే పూర్తిగా అమల వుతున్నదన్నారు. గృహజ్యోతి నేటికీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. రైతుభరోసా కింద పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. రూ. 10 వేల నుండి 15 వేలకు పెంచి అమలు చేస్తామని చెప్పారని.. అది ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నించారు. పంటల బీమా పథకం రైతాంగానికి ఉపయోగపడేలా.. ప్రీమియా న్ని ప్రభుత్వమే భరించి అమలు చేయాలని కోరారు. ధరణి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి, ఇతర పంటలకు బోనస్ ఇవ్వాలన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్‌ను ప్రక టించాలని, ఖాళీపోస్టులను భర్తీ చేయాలని కోరారు. హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగ భృతి ప్రకటించాలన్నారు. పెన్షన్లు పెంచాలన్నారు. గుడిసెలు వేసుకున్న పేదలందరికి పట్టాలి వ్వాలని.. ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని రకాల పెండింగ్ బిల్లులను చెల్లించాలని, బకాయిలను విడుదల చేయాలని కోరారు. పెండిం గ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని చెప్పారు. కార్మికు ల కనీస వేతనాల జీవోలను పెరిగిన ధరలకను గుణంగా సవరించాలని.. కొత్త జీవోలను విడుదల చేయాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, మల్లేశం, అతిమేల మానిక్, రామచందర్, సాయిలు, నాయ కులు రేవంత్ కుమార్, నర్సింలు, యాదగిరి, ప్రవీణ్, మహి పాల్, విద్యాసాగర్, పాండు రంగారెడ్డి, అశోక్, నాగేశ్వర్ రావు, రమేష్, రాజయ్య తది తరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

- లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను భర్తీ చేయాలి
- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలీ

నవతెలంగాణ-జహీరాబాద్



బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయా లని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలీ డిమాం డ్ చేశారు. జహీరాబాద్ పట్టణంలోని కార్యాలయంలో టీఎ స్ఎస్టీయూ జహీరా బాద్ డివిజన్ కార్యవర్గ సమా వేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రాథోడ్‌లు హాజరై మాట్లా డారు. ఉపాధ్యాయ సమస్యల్లో నుంచి ఎస్టీయూ పురుడు పోసుకుని.. అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేసింద న్నారు. ఉపాధ్యాయ ఉద్యమాలను విద్యారంగ అభి వృద్ధి, విద్యార్థుల సంక్షేమం వైపు మళ్లించి సామాజిక స్పృహ తో ముందుకు నడిపించిందన్నారు. ఎస్టీయూ పోరాట ఫలితంగా నేడు దాదాపు 38,000 మంది ఉపాధ్యాయుల ట్రాన్స్‌ఫర్స్ జరిగాయని.. అలాగే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 19,000 మంది సీనియర్ ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయన్నారు. ప్రభుత్వం పీఆర్సీ రిపోర్టును బహిర్గత పరిచి వెంటనే అమలు చేయాలని కోరారు. బదిలీ అయి న ఉపాధ్యాయులను రిలీవర్ లేని కారణంగా నిలుపుదల చేయడం సరికాదన్నారు. ప్రతీ ఆరు నెలలకొకసారి రావా ల్సిన నాలుగు వాయిదాల కరువు భత్యం పెండింగ్‌లో ఉన్న దని.. వెంటనే మంజూరు చేసి ఆర్థిక ఇబ్బందుల నుంచి ఉద్యోగులను కాపాడాలన్నారు. ఒకటి కంటే ఎక్కువ సబ్జెక్టుల్లో పదోన్నతి కల్పించిన కారణంగా మిగిలిపోయిన లెఫ్ట్ ఓవ ర్ ఖాళీలను వెంటనే భర్తీ చేసి విద్యావ్యవస్థను, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి షకీల్ అహ్మద్ ఖాన్, కోహిర్ మండల అధ్యక్షులుసత్తార్, ప్రధాన కార్యదర్శి సోహైల్, మొగుడంపల్లి అధ్యక్షులు హైదర్ హై, ప్రధాన కార్యదర్శి నాజర్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి హఫీజ్ సాబ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బషీర్ అహ్మద్, జిల్లా నాయకులు అబ్దుల్ సమీ, సమద్, మిరాజ్ ఖలీదా బేగ్, లయక్ అహ్మద్, బురఖాన్ అలీ, హెడ్మా స్టర్ జాఫర్, మారుఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలనే కాదు దేవుళ్లనూ మోసం చేసిన కేసీఆర్

పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-చేర్యాల

గత పది సంవత్సరాల పాలనలో ప్రజలనే కాదు దేవుళ్లను సైతం కేసీఆర్ మోసం చేశారని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో కలిసి మల్లన్న విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేర్యాల ప్రాంతం అభివృద్ధిలో వెనుక బడిందన్నారు. సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూళ్మిట్ట మండలాలను జనగామ జిల్లాలో కలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. కేసీఆర్ పాలనలో కొమురవెల్లి మల్లన్న ఆలయ నిధులతో పాటు తపాస్ పల్లి నీళ్లను సైతం దోచుకొని పోయారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో దొంగ ఓట్లతో పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచినప్పటికి నైతిక విజయం మాత్రం కొమ్మూరి ప్రతాప్ రెడ్డిదేనన్నారు. జనగామ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా లేకుంటే ముత్తిరెడ్డి లాగే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైతం నియోజకవర్గాన్ని దోచుకుంటాడన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు దక్కుతుందన్నారు. జనగామ జిల్లాలో అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేసేలా కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మద్దూరు మాజీ జెడ్పీటీసి గిరి కొండల్ రెడ్డి, చేర్యాల మాజీ జెడ్పీటీసి కొమ్ము నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ కొమురవెల్లి మండల, చేర్యాల పట్టణ అధ్యక్షులు మహా దేవుని శ్రీనివాస్, మంచాల చిరంజీవులు, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, నాయకులు పుర్మ ఆగం రెడ్డి, తడకలింగం గుప్తా, పాల లక్ష్మి నారాయణ, నల్ల పోచమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ గూడెపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్ పదవిని అమ్ముకున్న కొమ్మూరి

- వ్యవసాయం తెలియని వారికి మార్కెట్ చైర్మన్ గిరి కట్టబెట్టిన కొమ్మూరి
- సీపీఐ (ఎం)చేర్యాల మండల, పట్టణ కార్యదర్శులు

నవతెలంగాణ-చేర్యాల




చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని సీపీఐ (ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజులు ఆరోపించారు. మండల కేంద్రంలోని సీపీఐ (ఎం) కార్యాలయంలో ఆదివారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయం అంటే తెలియని హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని నల్ల నాగుల శ్వేతను నియమించడం చేర్యాల ప్రాంత ప్రజలను మరొకసారి ద్రోహం చేసి కించపరిచినట్లయిందన్నారు. ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిపైన పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని రూ.55 లక్షలకు కక్కుర్తి పడి చేర్యాల ప్రాంతం కాని వారికి, వ్యవసాయం అంటేనే తెలియని వారిని నియమించిన తీరును కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇకనైనా మార్చుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రాంతంలోని ప్రజలకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా అర్హత లేదా అని వారు ప్రశ్నించారు. ఎన్నో పోరాటాలకు నిలయమైన ఈ ప్రాంతాన్ని స్వార్థ రాజకీయంతో డబ్బులకు పదవులను అమ్ముకునే నీచ బుద్ధిని ఇకనైనా మానుకోవాలన్నారు. లేదంటే చేర్యాల ప్రాంత ప్రజలు కొమ్మూరి కుటుంబ రాజకీయాలకు స్వస్తి చెప్పే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా తప్పును తెలుసుకొని వ్యవసాయం తెలియని హైదరాబాద్‌లో నివసిస్తున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగినిని చైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించి చేర్యాల ప్రాంతంలోని వారికి మార్కెట్ చైర్మన్ పదవిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబ్బులే ప్రధానమని అనుకుంటే ఆయన తన గౌరవాన్ని కోల్పోవడం ఖాయమన్నారు. చేర్యాల ప్రాంత రైతులు, వ్యవసాయ కార్మికులు, వర్తకులు, మేధావులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పదవులను అమ్ముకునే దిగజారుడు రాజకీయాలను వ్యతిరేకించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎం) నాయకులు ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, దర్శనం రమేష్, రాళ్ల బండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సౌదీలో బేగంపేట వాసి అనారోగ్యంతో మృతి

ఏడాదిన్నర క్రితం తిరిగి సౌదీకి వెళ్లిన రాగి రవి
20 ఏళ్లుగా వ్యవసాయ కూలీగా పని చేస్తూ మృతి

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన రాగి రవి (55) సౌదీలో ఈ నెల 14న అనారోగ్యంతో మృతి చెందినట్టు స్థానిక గల్ఫ్ కార్మిక సంఘం నాయకులు ఆదివారం తెలిపారు. గత 20 ఏళ్లుగా సౌదీలో వ్యవసాయ కూలీగా పని చేస్తూ గత 18 నెలల క్రితం స్వగ్రామానికి వచ్చి తిరిగి వెళ్లాడని స్థానికులు తెలిపారు. మృతునికి వివాహ వయస్సున్న ఒక కూతురు, కుమారుడున్నారు. గత కొద్ది ఏళ్లుగా జీవనోపాధి కోసం సౌదీ వెళ్లిన రాగి రవి స్వగృహం లేని నిస్సహాయ స్థితిలో మృతి చెందడం బాధకరమని గల్ఫ్ కార్మికుడు బుర్ర తిరుపతి సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం చేయూత అందించి ఆదుకోవాలని గల్ఫ్ కార్మిక సంఘాల నాయకులు, స్థానికులు విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
సోమవారం | 22 జులై 2024 | www.navatelangana.com

శివాలయానికి రూ.3 లక్షల విరాళం



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని తాంబేలుగుట్ట సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి హైదరాబాద్‌కు చెందిన రాకేష్ గోయల్, దినేష్ గోయల్ బృందం ఆదివారం ఆలయ కమిటీ ప్రతినిధి బృందానికి మూడు లక్షల రూపాయల విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు నాయకులు అంతి రెడ్డిగారి శ్రీనివాసరెడ్డి, లక్కిరెడ్డిగారి నరసింహారెడ్డి, వంగేటి ప్రతాపరెడ్డి, దోమడుగు రమేష్, బురెడ్డిగారి రాజేందర్ రెడ్డి, యనగండ్ల నరేందర్ గౌడ్ గోపగోని శ్రీనివాస్ గౌడ్, బండి మహేందర్ గౌడ్, వడ్ల ఆనంద్ చారి, మేదరి శంకరయ్య, లక్ష్మణ్ గుప్తా చుక్కారపు, ఫణి గుప్తా, గొర్ల శ్రీనివాస్ యాదవ్ పలనాటి భాస్కర్, నర్సింగ్ రావు విష్ణుమూర్తి చారి, ఏర్పుల లింగం, మున్ని నర్సింగరావు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

గండి పడిన కొత్తచెరువు కాలువకు మరమ్మత్తులు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఉట్ల పంచాయతీ పరిధిలో అక్రమంగా రియల్ వ్యాపారులు మూసిన కొత్తచెరువు కాలువకు చెరువు వద్ద అలుగు గండి పడగా.. మత్స్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం మరమ్మతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య సంఘం డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ మాట్లాడుతూ.. కబ్జా కోరల నుంచి కొత్తచెరువు రక్షించేందుకుగాను.. వర్షాకాలంలో రైతుల సౌకర్యార్థం మరమ్మతులు చేపట్టినట్టు తెలిపారు. కాగా చెరువులు, కుంటలు, కాలువలు కబ్జా చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, ఎంపీడీవో, సంబంధిత గ్రామాల కార్యదర్శులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోగురు సత్యనారాయణ, పూజారి రాజు, బొగురు మల్లేష, కర్రె నాగరాజు, బొగురు భిక్షపతి బృందం పాల్గొన్నారు.



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న వై.నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని (గడి వీధి)లో ఆదివారం జరిగిన ఆషాఢ మాస ఊరడమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆయనతోపాటు అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఆలయ కమిటీ, ఎన్.జి. నర్సింలు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, షాహీద్ పటేల్, చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



నేరడిగుంట మాజీ ఎంపీటీసీ కృష్ణగౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-జోగిపేట

నేరడిగుంట తాజామాజీ ఎంపీటీసీ కృష్ణగౌడ్‌కు గ్రామ నాయకులు ఆదివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇటీవల పదవీ కాలం ముగిసిపోవడంతో ఆయన్ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి.. జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పత్తి వీరేశం, శ్రీధర్ రెడ్డి, ఎండి.అమిరుద్దీన్, ఎండి. ఇమామ్, గంగాధర్, గున్నాల నాగప్ప, రిటైర్మెంట్ టీచర్ రాంరెడ్డి, రవి, శ కోదండ, కృష్ణ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

మూడ్రోజులగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు సూచించారు. అత్యవసరం అయితే తప్పా.. బయటికి వెళ్లొద్దన్నారు. వాగులు పొంగి పొర్లితే స్థానిక పోలీసులకు 8712656769 ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు.



ఈనెల 28న బోనాల పండుగ

నవతెలంగాణ-రామచంద్రాపురం

పాత రామచంద్రాపురంలో ఈనెల 28 ఆదివారం రోజున ఆషాడ మాసం బోనాల పండుగను నిర్వహించనున్నట్టు బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు తాళ్ళ కుమార్‌గౌడ్ తెలిపారు. పట్టణంలోని పోచమ్మ ఆలయంలో ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆషాడ మాసం బోనాల పండుగను ప్రతీసయేడు అందరూ కలిసిమెలిసి ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ నెల 28వ తేదీన బోనాల పండుగను నిర్వహిస్తున్నట్లు వాటికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఊరడమ్మ బోనాలు

నవతెలంగాణ-రాయికోడ్

ఆషాడమాసం సందర్భంగా మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఆదివారం ఊరడమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ల మధ్య గ్రామ శివారులో గల వాగులో నుంచి గంగాజలం తెచ్చి అమ్మవారికి పాలాభిషేకం చేసి.. ప్రత్యేక పూజ, శిఖర స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బోనాలతో గ్రామ పుర వీదుల గుండా ఊరేగింపు చేసి అమ్మవారికి ధూప, దీప, నైవేద్యం సమర్పించి.. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మనూర్

మండలంలోని బోరంచ నల్ల పోచమ్మ ఆలయంలో ఆదివారం గురు పూర్ణిమ సందర్భంగా విశేష పూజ కార్యక్రమాలను చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి అమ్మవారికి పంచామృతాలు, గంగా జలాలతో అభిషేకం చేసి మహా మంగళ నక్షత్ర హారతి సమర్పించారు. అదేవిధంగా కుంకుమార్చన, ప్రత్యేక ఆరాధన, దీపారాధన కూడా చేశారు.

రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకున్న కొండాపురం జగన్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆషాడ మాసం పురస్కరించుకొని అస్తాబల్ ఎఫ్‌ఆర్ఎస్‌లో కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్ ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

కాసులు క్రషర్లకు.. వెతలు జనాలకు



- విచ్చలవిడి బ్లాస్టింగ్‌లతో కమ్మేస్తున్న దుమ్ము, ధూళి
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు

నవతెలంగాణ-జిన్నారం

రాళ్లకత్వ గ్రామంలో గల క్రషర్లు స్థానిక ప్రజల పాలిట శాపంగా మారాయి. ఓ వైపు క్రషర్ల కారణంగా ఏండ్ల తరబడి ఇక్కడి జనం అనేకమైన అగసాట్లకు గురవుతుండగా క్రషర్ల వ్యవహారం తీరు చూస్తుంటే కాసులు క్రషర్లకు.. వెతలు జనాలకు అన్న మాదిరి తయారైంది. విచ్చలవిడి బ్లాస్టింగ్లు, దుమ్ము ధూళితో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో కొన్నేండ్లుగా క్రషర్లు కొనసాగుతుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రషర్లు ప్రభుత్వ నిబంధలను తుంగలో తొక్కి ఇష్టారీతిగా బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని.. తద్వారా ప్రజారోగ్యం దుర్భరంగా తయారవుతున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో క్రషర్లు, క్వారీలు మాకొద్దంటూ ఇటీవలే గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం కూడా చేశారు. దీన్ని బట్టి అక్కడ సమస్య ఏ తీరులో ఉన్నది అర్థం చేసుకోవచ్చు. సహజ వనరులను కొల్లగొట్టడం బ్లాస్టింగ్‌ల సందర్భంలో విపరీతమైన దుమ్ము, ధూళి రావడంతో కనీసం శ్వాస కూడా సరిగా తీసుకోరావట్లేదని స్థానికులు వాపోతున్నారు. అంతకాకుండా ఈ బ్లాస్టింగ్‌ల వల్ల ఇండ్లు బీటలు వారడం, వస్తువులు ఇళ్లల్లో కింద పడిపోవడం, చిన్నపిల్లలు వృద్ధులు మహిళలు గర్భిణీలు విపరీతమైన శబ్దాలతో భయాందోళన గురికావడం లాంటివి పరిపాటిగా మారాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిక్కుబిక్కుమంటూ జీవించాల్సిన పరిస్థితి దాపురించిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాళ్లకత్వ క్రషర్లకు సంబంధించిన సమస్యపై గతంలో కాలుష్య మండలి, జిల్లా అధికార యంత్రాంగానికి, మైనింగ్ అధికారులకు, మండల యంత్రాంగానికి ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి



శాపంగా మారిన ఈ క్రషర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. ఆ దిశగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలి.

- వినోద్

సమస్యను పరిష్కరించాలి



రాళ్లకత్వ గ్రామ ప్రజలను క్రషర్లు ఏండ్ల తరబడి నుంచి ఇబ్బందులు పడుతున్నాయి. ఈ క్రషర్లపై అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకో వా లి. ప్రజలకు ఇబ్బందులను దూరం చేయాలి.

- గణేష్, యువకుడు



ఈనెల 24 నుంచి దుర్గమ్మ తల్లి జాతర

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ దుర్గమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని ఈనెల 24 నుంచి వారం రోజుల పాటు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించను న్నట్టు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మె న్ తోపాజి అనంత కిషన్ తెలిపారు. జగ్గారెడ్డి ఆదేశాల మేరకు దుర్గమ్మ తల్లి ఆలయంలో వివిధ కుల వృత్తుల నేతల తో ఆది వారం సమావేశమయ్యారు. వారం రోజుల పాటు జాతర నిర్వహణ గురించి చర్చించారు. జగ్గారెడ్డి సహాయ సహకా రాలతో వారం రోజులపాటు పండగ వాతావరణం లో దుర్గ మ్మ తల్లి జాతర మహోత్సవం ఉంటుందన్నారు. 24వ తేదీ నుంచి జాతర ప్రారంభమవుతుందన్నారు. 20 ఏండ్ల నుంచి జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ జాతర మహోత్సవం జరుగుతుందని గుర్తు చేశారు. జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కూన సంతోష్ , సుధాకర్, రాజు పూజారి, పెద్ద గౌడ్, పవన్ గౌడ్, సందీప్, అంజి, యాదగిరి, లక్ష్మణ్ తదితలు పాల్గొన్నారు.

ఘనంగా ఊరడమ్మ తల్లి బోనాల పండుగ

- హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్ వెంకట్ బల్మూరీ, సెట్విన్ సంస్థ చైర్మెన్ యన్.గిరిధర్ రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని గడి ప్రాంతంలో గల ఊరడమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ఆర్టీసీ సెట్విన్ సంస్థ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్‌రెడ్డిలతో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బల్మూరీ వెంకట్ పాల్గొని.. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బల్మూరీ వెంకట్ మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా చేస్తున్న కార్యక్రమాలు తెలంగాణకే దిక్సూచిగా నిలుస్తాయన్నారు. ఇక్కడ అన్ని వర్గాల వారు కలసి మెలసి పండగలు నిర్వహించుకోవడం.. ఒకరి పట్ల మరొకరు సోదర భావతో ఉండడం జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నాంది అన్నారు. ఈ వేడుకలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జహీరాబాద్ ప్రాంతంలోని నలుమూలల నుంచి భాజాబజంత్రీలతో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు తీసుకు వచ్చారు. దాంతో గడి ప్రాంతం జనసంద్రంగా మారింది. కాగా ముఖ్య అతిథులను ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి సన్మానించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ రవి, ఎస్ఐ కాశీనాథ్‌లు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జైపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు బి.సతీష్, శేఖర్, మహమ్మద్ జాఫర్, అతర్గోరి యూనుస్, కాశీనాథ్, నారాయణరెడ్డి, నర్సింలు, బాబి, ప్రజాప్రతినిధులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచ్‌లు,మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- మున్సిపల్ వైస్‌చైర్మన్ నందారం
- పోచమ్మతల్లి టెంపుల్ కమాన్ ప్రారంభం..
- సాయి మెడోస్ కాలనీవాసుల కోసం పార్కు ఓపెన్



నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మెన్ నందారం నర్సింహా గౌడ్ తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని 12వ వార్డు లక్ష్మీసాయి మేడోస్ కాలనీలోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ కమాన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా అదే వార్డులోని లక్ష్మీసాయి మెడోస్ కాలనీ పార్కును సైతం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాట్లాడుతూ.. కాలనీవాసులకు ఏ ఆపదొచ్చినా.. అర్ధరాత్రి అపరాత్రి అన్న తేడా లేకుండా తనను కలవొచ్చన్నారు. 12వ వార్డు పరిధిలోని కాలనీల్లో దశలవారీగా అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ నిచ్చారు. కాలనీవాసులకు కనీస వసతులతో పాటు పిల్లలు, కుటంబంతో ఆహ్లాదంగా గడిపేందుకు పార్కులను సైతం సొంత నిధులతో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత బిజీ జీవితంలో ఆహ్లాదం కరు వయ్యిందని, దాన్ని దృష్టిలో పెట్టుకుని లక్ష్మీ సాయి మెడోస్ కాలనీలో సొంత డబ్బుతో పార్కును ఏర్పాటు చేశానని చెప్పుకొచ్చారు. కాలనీ వాసులు, స్థానికులు సహకరిస్తే.. అన్నివిధాలా కాలనీలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యారంగానికి ప్రభుత్వం 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక శ్రీ తేజ జూనియర్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా శిక్షణ తరగతులను ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. శిక్షణా తరగతులను ఉద్దేశించి సంఘం చరిత్ర నిర్మాణం.. పని పద్ధతుల మీద జిల్లా కార్యదర్శి నరసింహ రెడ్డి క్లాస్ బోధించారు. ప్రస్తుత పరిస్థితులు.. విద్యారంగ సమస్యల పైన జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ క్లాస్ బోధించారు. అనంతరం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.సురేష్, నరసింహారెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలల్లో ప్రవేశపెట్టబోయే మొత్తం బడ్జెట్లో 30శాతం నిధులు ప్రభుత్వ విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి విద్యార్థుల జీవితాలను ఆగం చేసిందన్నారు. వందలాది విద్యార్థుల జీవితాలను పణంగా పెట్టి సాధించుకున్న తెలంగాణలో నేడు ప్రభుత్వ విద్యారంగం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న నేటి ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టిసారించి అధిక నిధులు కేటాయించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు, అర్జున్ సిద్ధూ, ఆకాష్, ఏలియా కోటేశ్వరరావు, సంతోష్, బన్నీ, పౌల్ రాజ్, సుభాష్, నర్సింలు, నవీన్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో ఘనంగా బోనాల జాతర



నవతెలంగాణ-జోగిపేట

ఆషాడమాసం సందర్భంగా జోగిపేటలో బోనాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. స్థానిక 13వ వార్డులోని గడి మైసమ్మ దేవాలయం, శివాజీ నగర్‌లోని మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా బోనాలు తీశారు. మత్స్య సహకారసంఘం సభ్యులు రాజరాజేశ్వర దేవాలయం నుంచి అందోల్ చెరువుకట్ట వద్ద ఉన్న గంగమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. 13వ వార్డులో అ వార్డు కౌన్సిలర్ రంగ సురేష్ ఆధ్వర్యంలో గడి మైసమ్మ దేవాలయం వద్ద బోనాలను నిర్వహించారు. శివసత్తులు బోనాల నృత్యాలు చేసుకుంటూ పోచమ్మ దేవాలయం వరకు కదిలారు. గడి మైసమ్మ దేవాలయం వద్ద రిటైర్డ్ ఉపాధ్యాయుడు కసాల సంగయ్య, ఆయన తనయుడు వ్యాపారస్తులు కాసాల ప్రవీణ్‌కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 500 మంది వరకు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆకుల శంకర్, వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు రంగా హరి ప్రసాద్, సీనియర్ అడ్వకేట్ అనిల్ బాబు, ఆర్టిస్టు అశోక్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు రంగ కిషన్, మాజీ వార్డ్ మెంబర్ జ్యోతి సత్యం, కమిటీ సభ్యులు సోమేశ్వర్, సిద్దేశ్వర్, రాజు, రామ కృష్ణ విట్టల్, జెట్టి రాములు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో బురదమయంగా రోడ్లు..

నవతెలంగాణ-న్యాల్‌కల్

మూడ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వానతో మండలంలోని చాలావరకు రోడ్లు బురదమయంగా మారి వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంగ్వార్ చౌరస్తాలో ప్రధాన రోడ్డు, ఉసెల్లి -గుంజేటీ, రేజింతల్ సిద్ధి వినాయక ఆలయం రోడ్లకు గత కొన్నేండ్లుగా మరమ్మతులు చేయ కపోవడంతో.. వర్షాలు పడిన ప్రతీసారి ఆ రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. దాంతో ఆ రోడ్ల గుండా రాకపోకలు సాగించడానికి ప్రజలు జంకుతున్నారు. చిన్న చినుకు పడిన చిత్తడిగా మారుతోందని వాపోతున్నారు. నిత్యం వందలాది మంది ప్రయాణించే ఇలాంటి రోడ్లకు తప్పకుండా మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



రోడ్డుపైనే నీళ్లు.. రాకపోకలకు తిప్పలు

నవతెలంగాణ-జిన్నారం

గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు, వర్షానికి మండల పరిధిలోని కాజిపల్లి మల్లంపేట్ ఔటర్ రింగ్‌రోడ్డు ప్రణీత్ విల్లా నుంచి నారాయణ కాలేజ్ వరకు రోడ్డుపై మొత్తం నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నది. దాంతో ఈ రోడ్డు గుండా ప్రయాణాలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాజిపల్లి వాసులు, జేఏసీ చైర్మెన్ దండే రమాకాంత్ బృందం అధికా రుల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ఖాజీపల్లికి కొత్తగా ప్రారం భించిన ఆర్టీసీ బస్సుకు కూడా తీవ్ర అంతరాయం కలుగు తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు, మురుగు నీరు సక్రమంగా పైపులైన్ల ద్వారా వెళ్లేలా చూడాలని.. చెరువు కుంటల్లోకి వర్షపు నీరు మళ్లించేలా చూడాలని కోరారు. కాజిపల్లి నుంచి బొల్లారం ఔటర్ రింగ్ రోడ్డు మార్గంలో బ్రిడ్జ్ కింద చెరువును తలపిస్తున్నదని వాపో యారు. వర్షాలు పడిన ప్రతీసారి ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సమస్యను గుర్తించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు











నవతెలంగాణ-ఝరాసంగం

ఆధ్యాత్మిక కేంద్రంగా పిలవబడుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం, మల్లన్న గుట్ట ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, డాక్టర్, సిద్దేశ్వర స్వామి, సిద్దయ్య స్వామి ఆధ్వర్యంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, శ్రీ రుద్ర సహిత శ్రీ దత్తాత్రేయ స్వామి అభిషేకం, సామూహిక అనఘా దేవి వ్రతం, మధ్యాహ్నము శ్రీ దత్తయజ్ఞం, పూర్ణాహుతి, రథోత్సవం ఊరేగిం పు, తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.

అనంతరం ఆశ్రమ పీఠాధిపతి మాతృశ్రీ అనసూయమాత, అవధూత గిరి మహారాజ్ వారికి నాణాలతో తులాభారం, గురుపాద పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామ శివారులో గల రామలింగేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

అమీన్‌పూర్ : గురుపౌర్ణమి పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్దచెరువు కట్టపై గల సాయిబాబా ఆలయంలో మున్సిపల్ చైర్మెన్ టీపీఆర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. తదనంతరం 21 రోజుల సాయిబాబా దీక్షను విరమించారు. ఈ సందర్భంగా చైర్మెన్ టీపీఆర్ మాట్లాడుతూ.. ప్రతీ వ్యక్తి తన జీవితాంతం గురువుతో అనుబంధం ఏర్పరచుకొని, వారి మార్గదర్శ కత్వంలో ముందుకు వెళ్తారన్నారు. ప్రతీయేడు గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ టీపీఆర్ కుటుంబ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : గురుపౌర్ణమి సందర్భంగా మండలంలోని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయం, రాఘవాపూర్ సరస్వతి క్షేత్రానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. పౌర్ణమి ప్రత్యేక రోజు కావడంతో ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. అలాగే మల్గిలో సాయిబాబా ఆలయంలోనూ భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పూజలు చేశారు. మల్గి మాజీ సర్పంచ్ మారుతి యాదవ్, నిర్వాహకులు గుండప్ప కంటప్ప గోపాల కృష్ణ, కంటప్ప తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణంలోని శ్రీజ్యోతిర్వాస్తు విద్యా పీఠం వ్యవస్థాపకులు డా.మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా మంజీరా నదిలో సరస్వతి మాత విగ్రహానికి అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ మంజీరా సంగారెడ్డి సంస్కార భారతి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయి మందిరంలో వివిధ సాంస్కృతిక, కళారంగాల్లో విశిష్ట సేవలు అందించిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోపాల్‌నగర్ చంద్రశేఖర్, రోకెట్ క్లబ్ అధ్యక్షులు, నక్క రమేష్ రోటరీ క్లబ్ సెక్రటరీ వైజయంతి చక్రవర్తి అధ్యక్షులు సంస్కార భారతి, కార్యకమానికి అధ్యక్షత వహించారు. పూసల లింగాగౌడ్ అధ్యక్షులు మెతుకు సీమ, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీమాన్ వామన్‌రావు వాద్య కచేరి పలువురు విద్యార్థినుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, గీతా లాపాలనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్, పూసల లింగ గౌడ్, సభ్యులు అంజయ్య, భూమేష్ సార్, వెంకట్ గౌడ్ , డాక్టర్ రాజు గౌడ్ , సంస్కార భారతి సభ్యులు శమహాలక్ష్మి , మాధురి, మాజీ సర్పంచ్ సుమంగళి చంద్రశేఖర్, జ్యోతి, పరిశోధన, మాధవి, మాధురి, సుమలత, మాలతి, సంగీత,, గీతమాలశ్రీ, శ్రీనివాస్, దేవార్జున్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యంత ఉన్నత స్థానం

- మెదక్ విభాగ్ భౌద్ధిక్ ప్రముఖ్ కృష్ణ.



నవతెలంగాణ- పెద్ద శంకరంపేట్

భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యంత ఉన్నత స్థానం కలదని మెదక్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ ముత్యం కృష్ణ అన్నారు. ఆదివారం పెద్ద శంకరంపేటలోని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్లో గురు పౌర్ణమి సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆది గురువు వేదవ్యాసుని జయంతి పురస్కరించుకొని గురుదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. భారతీయ సనాతన సంస్కృతిలో అనాదిగా గురు పరంపర కొనసాగుతుందన్నారు. ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. అల్లాదుర్గం గ్రామానికి చెందిన రెండు ఏళ్ల బాలుడు రియాన్స్ రావు గంగాజలి రూపంలో సుమారుగా రూ.1500 లను గురుదక్షిణగా సమర్పించారు. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్, గ్రామ పెద్దలు కిష్టారెడ్డి, జస్వంత్, మల్లేశం ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి, సీతారామారావు వీరప్ప సతీష్ గౌడ్, రవి వర్మ , మల్లేశం, శైలేష్ , మధు శ్రీనివాస్ సంతోష్ కుమార్, అధిక సంఖ్యలో స్వయంసేవకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

మెదక్

సోమవారం | 22 జులై 2024 | www.navatelangana.com

ఉజ్జయిని మహంకాళి తొట్టెల బ్రోచర్ విడుదల



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని శ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర సందర్భంగా తొట్టెల కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను భజరంగ్ బలి యువసేన సభ్యులు విడుదల చేశారు. ఆదివారం పట్టణంలోని వియల్ఆర్ డ్రైవింగ్ స్కూల్ కార్యాలయంలో శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి తొట్టెల కార్యక్రమ షెడ్యూల్‌ను కాంగ్రెస్ నాయకులు బజారు విశ్వరాజ్, నాగరాజుగౌడ్,సిద్ధిరాములు గౌడ్, ఎండి ఉమర్, అనిల్, శ్రీనివాస్ తదితరులు విడుదల చేశారు.

కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధించిన తూప్రాన్ విద్యార్థినిలు



నవతెలంగాణ-తూప్రాన్

హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన మొదటి అంతర్జాతీయ కరాటే పోటీల్లో తూప్రాన్ పట్టణానికి చెందిన పబ్లిక్ స్కూల్ విద్యార్థినిలు పాల్గొని సత్తా చాటి గోల్డ్ మెడల్స్ సాధించారని అవన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ జే.నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మొదటిసారిగా నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీలో మొదటిసారిగా పోటీల్లో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థినిలు కరాటేలో సత్తా చాటి బంగారు పతకాలు సాధించారన్నారు. 4 అండర్ ప్లేస్ 10 సంవత్సరాల విభాగంలో బి.జాను, 3 అండర్ 8 సంవత్సరాల విభాగంలో బి.కీర్తిలు మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించారని తెలిపారు. కరాటేలో సత్తా చాటి బంగారు పతకాలు గెలుచుకున్న బి.జాను,బి కీర్తి లకు సినీ నటుడు సుమన్ గోల్డ్ మెడల్స్ అందించారన్నారు. భవిష్యత్తులో జరిగే జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాఠశాల తరఫున పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బంగారు పతకాలు సాధించిన బి.జాను, బి.కీర్తిలను పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి, కరస్పాండెంట్ రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ఘనంగా మహంకాళి అమ్మ బోనాలు



నవతెలంగాణ- నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలో మున్నూరు కాపు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో మాహంకాలమ్మ బోనాలను డప్పు చప్పులతో బైండ్ల వారి నృత్య ప్రదర్శనల మధ్య ఊరేగింపుగా బయలుదేరి మహంకాలమ్మకు ధూప, దీప నైవేద్యాలతో బోనాలు సమర్పించారు. ఆ అమ్మవారి కృపతో గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారిని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తాడెంశ్రీశైలం, కోశాధికారి తాడెం తిరుపతి, మున్నూరు కాపు సంఘ సభ్యులు నాయిని లక్ష్మణ్, వెంకటేశం, శ్రీనివాస్, మహేష్, రాజు, తాడెం వెంకటేష్, భానుచందర్, బాలరాజు, మల్లేశం, పాల్గొన్నారు.

చల్మెడలో గ్రామ దేవతలకు బోనాలు



నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ఆదివారం ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని గ్రామ ఆలయాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కులాలకు అతీతంగా గ్రామంలోని గ్రామ దేవతలకు ఊరేగింపుగా తరలి గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు నైవేద్యాలు సమర్పించామన్నారు. గ్రామంలో గ్రామస్తులందరూ మమేకమై కులాలకు అతీతంగా అన్ని గ్రామ దేవతలకు బోనాలు సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆ అమ్మవారి దయవల్ల సుభిక్షంగా వర్షాలు కురవాలని గ్రామ, మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చెప్పేట ముత్యం రెడ్డి, బాజా రమేష్, తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ బాల్రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ అక్కపల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, గ్రామ ఆలయాల కమిటీ సభ్యులు సంగెపు నారాయణ, బొమ్మన మల్లేశం, మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

23న బీజేపీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం

- మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్.



నవతెలంగాణ- పెద్ద శంకరంపేట్

ఈనెల 23న పెద్ద శంకరం పేటలోని బీజేపీ కార్యాలయంలో మండల స్థాయి కార్యవర్గ సమావేశం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు పేట మండల అధ్యక్షుడు కోణం విఠల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కరణం పరిణీత హాజరుకానున్నట్లు ఆయన వివరించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన బూత్ స్థాయి బీజేపీ అధ్యక్ష కార్యదర్శులతోపాటు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

మండల ఆరోగ్య విస్తరణ అధికారిగా సుగుణాకర్



నవతెలంగాణ-టేక్మాల్

నూతన మండల ఆరోగ్య విస్తరణ అధికారిగా సుగుణాకర్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం అయన మాట్లాడుతూ గత ముడున్నర ఏళ్ల నుంచి టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డ్యూపుటేషన్‌పై విధులు నిర్వహించారు. ప్రస్తుతం జరిగిన బదిలీల్లో రేడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వచ్చి పూర్తి బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా పరిష్కరనికి కృషి చేస్తానని అన్నారు.

అలంకారంగా హైవే సీసీ కెమెరాలు

- టోల్ వసూళ్లమీద ఉన్న శ్రద్ధ, కెమెరాల నిర్వహణపై లేదు
- బైపాస్‌ల వద్ద బ్రిడ్జి లేక తరచుగా హైవేపై రోడ్డు ప్రమాదాలు
- సీసీ కెమెరాలు పనిచేయక ఇక్కట్లు
- హైవే అథారిటి దృష్టికి తీసుకెళ్లాం-ఎస్ఐ రంజిత్





నవతెలంగాణ-రామాయంపేట

రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికుల వద్ద ముక్కు పిండి టోల్ పన్నులు వసూలు చేసే హైవే కాంట్రాక్టర్లు, హైవే అధికారులు ప్రయాణికులకు తగు సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు.అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నామంటూ, లేదా పలు కారణాల వల్ల నష్టపోయామంటూ, టోల్ వసూలు కాలపరిమితిని పెంచుకుంటూ పోతున్నారే తప్ప, టోల్ వసూళు చేసినందుకు కల్పించాల్సిన సౌకర్యాలు మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలలో సీసీ కెమెరాలు ప్రధానమైనవి. అలాంటి సీసీ కెమెరాలు హైవేపై అలంకార ప్రయాంగా ఉన్నాయే తప్ప అవి పనిచేయడంలేదు. దేశంలోనే అతి పెద్దదైన హైవే 44 పై తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరగడం సహజంగా మారింది. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు, గాయపడ్డవారికి ఏదైన సహాయం అందాలంటే, ప్రమాదానికి కారణమైన వారిని పట్టుకోవడానికి పోలీసులకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయి. అలాంటి సీసీ కెమెరాల నిర్వహణ లోపంతో, పనిచేయక ప్రమాదాలు జరిగినప్పుడు, ప్రమాద కారకులు దొరకక, ప్రమాదం వల్ల నష్టపోయిన కుటుంబాలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనం దొరికితే కనీసం వాహనం ద్వార వచ్చే ఇన్సూరెన్సు వల్ల భాదిత కుటుంబానికి ఊరట లభించే అవకాశం ఉంది. కాని సంబందిత కాంట్రాక్టర్‌కు, అధికారులకు అవేమి పట్టడంలేదు.

బైపాస్‌ల వద్ద బ్రిడ్జి లేక బైపాస్‌పై తరుచుగా ప్రమాదాలు..

నేషనల్ హైవే 44 రామాయంపేట మీదుగా దాదాపు నాలుగు కిలోమీటర్ల రోడ్డు ఉంది. హైదరాబాద్ నుంచి పట్టణంలోకి వచ్చే రహదారి, నిజామాబాద్ వైపు నుంచి పట్టణంలోకి వచ్చే రహదారి వద్ద బ్రిడ్జి లేక తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత ఐదారు నెలల కాలంగా పోలీసు రికార్డుల ప్రకారం ఐదు రోడ్డు ప్రమాదాలు జరుగగా ఇద్దరు మృతి చెందారు. పలువురు తీవ్ర గాయాల పాలయ్యారు. పోలీసు రికార్డుల్లోకి రానివి పది, పదిహేను ప్రమాదాలు జరిగినట్టుగా తెలుస్తుంది. ఈ ప్రమాదాల్లో గాయాలతో పలువురు బయటపడ్డారు. ఈ రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా హైదరాబాద్ నుంచి పట్టణంలోకి వచ్చే రహదారి, నిజామాబాద్ వైపు నుంచి పట్టణంలోకి వచ్చే రహదారి వద్దనే ప్రమాదాలు జరుగుతున్నాయి. కాని హైవే జంక్షన్ వద్ద సీసీ కెమెరాలు పనిచేయక రోడ్డు ప్రమాదానికి కారాణమైన వారిని పట్టుకోవడం పోలీసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే ప్రమాదానికి గురైన వారి కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయి.

వారం రోజులైన ప్రమాద కారకుడు దొరకలే..

వారం రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌కు చెందిన బాబురావు, గంగమ్మ(58) అనే ఇద్దరు బైక్‌పై రామాయంపేట డబుల్‌బెడ్‌రూంలో ఉన్న తమ బంధువుల దగ్గరికి వెళ్తున్నారు. రామాయంపేట పట్టణం నుంచి డబుల్ బెడ్ రూం వైపు వెళ్లడానికి అడిగాస్ హెూటల్ వద్ద రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో గంగమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, బాబురావు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు.ఈ ప్రమాదానికి కారణమైన వాహనాన్ని కనుగొనడంలో పోలీసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రమాదం జరిగిన స్థలంలో హైవే అథారిటి ఏర్పాటు చేసిన కెమెరా ఉంది. కాని అది పని చేయక ప్రమాద కారకులను పట్టుకోలేకపోతున్నారు.



హైవే అథారిటి దృష్టికి తీసుకెళ్లాం-ఎస్ఐ రంజిత్

హైవేపై ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో, గత ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమైన వాహనాన్ని కనుగొనలేకపోతున్నామని రామాయంపేట ఎస్ఐ రంజిత్ తెలిపారు. హైవేపై ఉన్న సిసి కెమెరాలు పునరుద్దరించాలని, హైవే అథారిటి దృష్టికి తీసుకెళ్లామన్నారు. హైవే ఉన్న సీసీ కెమెరాలు పనిచేస్తే విచారణకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

దమ్ము చక్రాలతో రోడ్లు ధ్వంసం

- రూ.కోట్లతో చేసిన అభివృద్ధి మూన్నాళ్ల ముచ్చటే
- చక్రాలకు ఇనుప పట్టీలున్నా వినియోగించని ట్రాక్టర్ యజమానులు
- కట్టుదిట్టం చేయలేకపోతున్న సంబంధిత అధికారులు
- రైతుల్లో సరైన అవగాహనలు కరువు





నవతెలంగాణ-కొల్చారం

దమ్ము చక్రాల తాకిడికి కోట్లు ఖర్చుచేసి అభివృద్ధి పరిచిన రోడ్లు ఛిద్రమవుతున్నాయి. దీంతో వేసిన రహదారులు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. కొల్చారం మండలంలోని యెనగండ్ల, వై మాందాపూర్, కోనాపూర్, పైతర, తుక్కాపూర్, రంగంపేట, సంగాయిపేట, చిన్నఘణపూర్, వరిగుంతం, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్, అంసానిపల్లి, పోతిరెడ్డిపల్లి, కొంగోడ్ తదితర గ్రామాల్లో రైతులు వరిపంటలు అధికంగా సాగు చేస్తుంటారు. వరి పంట వేయాలంటే ముందుగా పొలాన్ని తడిపి దమ్ము చక్రాలతో దున్నాల్సి ఉంటుంది. ఇందుకు ట్రాక్టర్లకు ఇనుప చక్రాలను అమర్చి రోజూ రైతులు తారు, సిమెంట్ రోడ్ల మీదుగా పొలాలకు వెళ్తుంటారు. దీంతో రోడ్లపై గీతలు పడడంతోపాటు గుంతలు ఏర్పడి ధ్వంసమవుతున్నాయి. ప్రధానంగా రైతులు ఇనుప చక్రాలకు రబ్బరు తొడుగులు అమర్చి నడిపితే రోడ్లు దెబ్బతినే అవకాశం ఉండదు. కానీ అవగాహన లేక రైతులు రోడ్డుపై ట్రాక్టర్లు నడపడంతో రూ.కోట్లాది ఖర్చు చేసి నిర్మిస్తున్న రోడ్లు మూన్నాళ్లకే ధ్వంసమవుతన్నాయి. దీంతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసిన ఏడాదికే రోడ్డు మరమ్మతులకు గురవుతోంది. ట్రాక్టర్ల తాకిడికి ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా మారుతున్నాయని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు దమ్ము చక్రాలకు రబ్బరు తొడుగులు వేసుకునేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పేరుకే సూచిక బోర్డులు చర్యలు నిల్

నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై దమ్ముచక్రాలతో వెళ్తే వారిపై కేసులు నమోదు చేసి రూ.5వేలు జరిమానా విధిస్తారని ఆర్అండ్‌బీ అధికారులు కొన్ని ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. కానీ అందుకు అనుగుణంగా చర్యలు కనిపించటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొన్నేళ్ల క్రితం సంబంధిత శాఖ అధికారులు ట్రాక్టర్ యజమానులకు అవగాహనలు, హెచ్చరికలు జారీచేశారు. దీంతో ట్రాక్టర్ యజమానులు అప్పట్లో అధికారుల ఒత్తిళ్లకు తలొగ్గి సొంత ఖర్చులతో దాదాపు రూ.3 లక్షలు ఖర్చు చేసి రోడ్లు ధ్వంసం కాకుండా దమ్ముచక్రాలకు ఇనుప పట్టీలు తయారు చేయించుకున్నారు. కానీ ఏ ఒక్క ట్రాక్టర్ యజమాని వాటిని వినియోగించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు చేపట్టకపోవడమే అంటూ కొందరు ఆరోపిస్తున్నారు.



ప్రభుత్వ నిబంధనలేవీ

దమ్ము చక్రాలు బిగించిన ట్రాక్టర్లు తారు రోడ్డు మీద తిరగడం వల్ల ప్రభుత్వం రూ.కోట్లాది వెచ్చించి నిర్మిస్తున్న రహదారులు అనతి కాలంలో పాడవుతున్నాయి. అందుకోసం ట్రాక్టర్లు తారు రోడ్లపై తిరగడాన్ని ప్రభుత్వం నిషేధించింది. రహదారులు, భవనాలశాఖ సిబ్బంది, పోలీసు, రెవెన్యూ, జిల్లా పాస్పోర్ట్ అథారిటీ సిబ్బంది వీటిపై విస్తృతమైన తనిఖీలు నిర్వహిస్తారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకోవడానికి తనిఖీ బృందాలకు అధికారాలు ఇచ్చారు. మొదటి సారిగా పట్టుబడితే రూ.5వేల జరిమానా, అదే ట్రాక్టర్ రెండవ సారి పట్టుబడితే ట్రాక్టర్ ను సీజ్ చేసి డ్రైవర్ పై 6నెలల వరకు జైలు శిక్ష విధిస్తారు. ఇలా నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ దర్జాగా రోడ్లపై దమ్ము చక్రాలతో వాహనాలు తిరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. రోడ్లు పాడైపోతుండడంతో రూ.కోట్లాది ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ఇకనైనా సంబంధిత పోలీసు, రెవెన్యూ అధికారులు స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

గ్రామీణ రోడ్లు అధ్వానం

- గుంతల రోడ్లపై ప్రయాణం నరకయాతన
- పట్టించుకోని పాలకులు, అధికారులు





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు నరకయాతన పడాల్సి వస్తుందని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ గ్రామానికి వెళ్లే రోడ్డును చూసిన గుంతల మయంగా దర్శనమిస్తుంది. ఎన్నో ఏళ్ల క్రింద వేసిన రోడ్లు అయినందున ఆ రోడ్లు ఎక్కడ పడితే అక్కడ ధ్వంసమై గుంతల మయంగా తయారైనప్పటికీ పలు మారులు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారే తప్ప పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో ఈ రోడ్లపై వెళ్లాలంటే నరకయాతన పడాల్సి వస్తుందని ప్రయాణికులు అంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో నర్సాపూర్ నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డును కూడా రిబిట్ వేయలేదని ప్రజలు అంటున్నారు. ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లను బాగు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. దీంతో ఆయా గ్రామాలకు వెళ్లి రోడ్లను చూస్తే గుంతల మయంగా అధ్వానంగా ఉన్నాయని పలువురు అంటున్నారు. ఇందుకు నిదర్శనం పలు గ్రామాలకు వెళ్లే రోడ్లను చూస్తే అర్థమవుతుంది.

కొండాపూర్, నత్నాయపల్లి రోడ్డు

నర్సాపూర్ మండల పరిధిలోని కొండాపూర్ నత్నయపల్లి రోడ్ అధ్వానంగా తయారయింది ఈ రోడ్డు అనేక ఏళ్ల కింద వేయడంతో ప్రస్తుతం రోడ్డు అక్కడక్కడ ధ్వంసమై గుంతల మయంగా తయారయింది. ఈ రోడ్డు గుండా కొండాపూర్, కాగజ్ మద్దూర్, నత్నాయపల్లి, గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు కొనసాగిస్తారు. అదేవిధంగా పలుగు మీది పోచమ్మ టెంపుల్ జిన్నారం, పటాన్ చెరువుతో పాటు పలు గ్రామాలకు ఈ రోడ్డు గుండా వెళ్తుంటారు. అయితే ఈ రోడ్డు గుంతల మయంగా మారడంతో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రయాణికులు నరకయాతన పడాల్సి వస్తుంది. వర్షాకాలం అయినందున గుంతల్లో నీరు నిలిచి గుంతలు తెలియక అందులో పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

రుస్తుంపేట్, నాగులపల్లి రోడ్డు

నర్సాపూర్ మండల పరిధిలోని రుస్తుంపేట్ నాగులపల్లి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఈ రోడ్డులో ఎక్కడపడితే అక్కడ గుంతలు ఉన్నందున ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రజలు ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు గుండా రుస్తుంపేట్, మూసాపేట్, నాగులపల్లి గ్రామాలతోపాటు పలు తండాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగిస్తారు. అయితే ఈ రోడ్డు గుంతల మయంగా తయారవడంతో ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు వీటితోపాటు నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న ఆయా గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్లు ధ్వంసమై గుంతల మయ రోడ్లుగా తయారై ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

.రోడ్లను మరమ్మత్తులు చేయాలి

నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న ఆయా గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్లు గుంతల మయంగా తయారైనందున ఈ రోడ్ల విషయమై స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గంలో ఉన్న రోడ్లను బాగు చేయించే విధంగా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

- ఏఈఓలు రాకేష్, ప్రశాంత్, భార్గవ్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ధరణి పట్టా పాస్ పుస్తకం వచ్చిన రైతులు (జూన్ 28 లోపు) రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల ఏఈఓలు రాకేష్, ప్రశాంత్, భార్గవ్‌లు తెలిపారు. కొత్తగా ధరణి పట్టాదారు పాస్ పుస్తకం పొందిన 18 ఏళ్ల నుంచీ 59 ఏళ్ల వరకు ఉన్న రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుకు రైతు బీమా దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు జిరాక్సు ప్రతులు అవసరమని తెలిపారు. గ్రామానికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

యోగ చేస్తే ఎలాంటి వ్యాధులు దరిచేరవు

- యోగ గురూజీలు కిష్టం గారి బైరయ్య, సూర్య కళ

నవ తెలంగాణ-నర్సాపూర్

మానవ నిత్యజీవితంలో ప్రతిరోజు యోగ అలవాటు చేసుకుంటే ఎలాంటి వ్యాధులు దరి చేరవని యోగా గురూజీలు కృష్ణంగారి బైరయ్య సూర్య కళ దంపతులు అన్నారు. గురు పూర్ణిమ సందర్భంగా లయన్స్ క్లబ్ నర్సాపూర్, నిత్య జీవన యోగా సాధన సమితి ఆధ్వర్యంలో గురు పూర్ణిమ కార్యక్రమం ఆదివారం నర్సాపూర్‌లోని సాయి కృష్ణ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ గురూజీలు మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. రోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించడంతో రోజంతా ఆనందంగా గడపవచ్చన్నారు. అష్టాదశ పురాణాలను వ్రాసిన వేద వ్యాసుని చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యోగ గురుజీలు నిత్య జీవన యోగ సాధన సమితి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ స్నేహబంధం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుస చంద్రశేఖర్, సురేందర్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మంద జైపాల్, ఫాస్ట్ డిస్ట్రిక్ ట్రెజరర్ నరసింహారెడ్డి, సెక్రటరీ శ్రీకాంత్ , కోశాధికారి మాణిక్యం గౌడ్, బుచ్చేస్ యాదవ్, మచునూరి రాజు యాదవ్, రాములు యాదవ్, యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయినాథ్ మందిరంలో గురు పౌర్ణమి మహెూత్సవం ఆదివారం నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా తూప్రాన్‌లోని సాయిబాబా మందిరంలో ఉదయం 6 గంటల నుంచి ప్రభాతభేరి, అఖండ దీపారాధన, విశేషాలు పూజలు, 11 గంటల సమయానికి మహ అన్నదానం, సాయంత్రం పల్లకి సేవ కార్యక్రమా కొనసాగాయి. గత 10 సంవత్సరాల నుంచి ప్రతి రోజు మధ్యాహ్నం ఉచిత అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. శ్రీ సాయి దీవెనలు మా ట్రస్టు సభ్యులందరితో పాటు, తూప్రాన్ ప్రజలకు, భక్తులకు ఎల్లవేళలా అందాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. స్త్రీ, పురుషులు భక్తి మార్గంలో ఉండాలని వారికి,దైవకటాక్షం కలగాలని కోరుకున్నారు. ఈ గురు పౌర్ణమి వేడుకలో శ్రీ సాయి మందిరం ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ఆషాడ మాసం మూడో ఆదివారం గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మాసాయిపేట మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం బ్రాహ్మణోత్తముల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెల్దుర్తి మండల పరిధిలో బస్వాపూర్ పరిసరాలు వెలిసిన స్వయంభుగా వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున సహిత దేవాలయంలో ప్రత్యేక పూజలు పత్ర పూజ కుకుమార్చన వంటి పూజ కార్యక్రమాలను భక్తులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మాట్లాడారు. ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తాజా మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
సోమవారం | 22 జులై 2024 | www.navatelangana.com

వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- పూజల హరికృష్ణ



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రాంగణంలో ఉన్న గ్రౌండ్‌లో వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలో ముఖ్యంగా తాగడానికి మంచినీటి సదుపాయం, బాత్రూంలు , సీసీ కెమెరాలు, లైట్స్ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని హరికృష్ణ దృష్టికి వాకర్స్ తీసుకువచ్చారు. కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్‌లో సమస్యలను వివరించి, వాటిని వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మార్క పద్మ, కలిముద్దీన్, చిన్నప్ప, గోపికృష్ణ, సాంబమూర్తి, ఎర్ర మహేందర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

రైతులు సందేహాలను నివృత్తి చేసుకోవాలి

- వ్యవసాయ అధికారి డా.టి.నాగేంద్రర్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష లోపు పంట రుణం తీసుకుని ఉండి రుణమాఫీ లిస్టులో పేర్లు రాని రైతులు, ఇతరత్ర సందేహాలను నివృత్తి చేసుకోవడానికి సంబంధిత వేదిక దగ్గరికి సోమవారం ఉదయం 10 గంటలకి రాగలరని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి డా.టి.నాగేంద్రర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ మొదటి పేజీ జిరాక్స్ ప్రతులు తీసుకొని సంబంధిత రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

ఉత్తమ రక్తదాతగా పోలీస్ కానిస్టేబుల్



నవతెలంగాణ - కొండపాక

కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ దాసరి చంద్రశేఖర్ అత్యధికంగా సార్లు రక్తదానం చేసినందుకుగాను ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాతగా అవార్డు అందజేశారు. హైదరాబాదులో జరిగిన ఇంటర్నేషనల్ వైశ్యఫరేషన్ 11 వార్షికోత్సవం సందర్భంగా చంద్రశేఖర్‌కు సత్కరించి అవార్డును అందజేశారు.60 కి పైగారక్తదానం చేసినందుకు గాను దాసరి చంద్రశేఖర్‌కు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తెలంగణ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్ , తెలంగాణ టూరిజం మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, సేవదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నీల బాలు మెడల్, షాలువతో సత్కరించి మెమోంటో ఉత్తమ రక్తదాత అవార్డును అందించారు.

ఆవాలతో గురుదేవుని అద్భుత చిత్రం.

నవ తెలంగాణ -గజ్వేల్

గురుపౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం గురుదేవుని చిత్రాన్ని ఆవాల గింజలను ఉపయోగించి అత్యంత దర్పతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు.తన గురుదేవులకు అంకితమిచ్చి తన గురుభక్తిని చాటు కున్నారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, జ్ఞాన భిక్షతో పునర్జన్మనిచ్చి జీవితానికి సార్ధకత నిచ్చే వారే గురువన్నారు. అజ్ఞానమనే చీకటివల్ల మూసుకుపోయిన కళ్ళను జ్ఞానమనే వెలుగులోకి ప్రకాశింపజేసే అతనే గురువన్నారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థను బీటుకూరి రాఘవాచార్యులకి ఆశీషులతో ప్రారంభించానన్నారు. నేడు రామకోటి సంస్థ ద్వారా లక్షల మంది భక్తులు ప్రతిరోజూ రామ నామాన్ని లిఖిస్తున్నారంటే దానికి మూల కారణం గురువే అన్నారు.



ధర్మబద్ధమైన జీవనం గడపడమే గురు దక్షిణ

- విజయదుర్గా ఉపాసకులు చెప్పెల హరినాథశర్మ



నవ తెలంగాణ - కొండపాక

గురువు జ్ఞానస్వరూపుడై అంతఃకరణం ద్వారా మంచి చెడు లను సూచిస్తుంటాడని నిరంతరం మంచిని ఆచరిస్తూ ధర్మబద్ధమైన జీవనం గడపడమే గురు దక్షిణ అని విజయదుర్గా ఉపాసకులు చెప్పెల హరినాథశర్మ అన్నారు. కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ వేదవ్యాసుడు ఇతిహాస పురాణ వ్యాయాన్ని ప్రపంచానికి అందించి మానవాళికి మహోపకారం చేశారన్నారు.వ్యాసుని పట్ల భక్తి భావంతో ఆయన జన్మదినాన్ని గురు పౌర్ణమిగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గురు పౌర్ణమి రోజున గురుమండల రూపిణిగా అమ్మవారిని అర్చించు కోవడం విశేషమన్నారు.కృష్ణుడు, వ్యాసుడు, ఆదిశంకరులు సనకసనందనాదులను, గురుత్రయాన్ని అర్చించు కోవడమే వ్యాసం పంచక పూజ అని తెలిపారు. ఆషాఢమాసంలో విజయదుర్గా మాతను శాకంబరిగా దర్శించుకోవడం వల్ల భక్తులకు సర్వసౌభాగ్యాలు కలుగుతాయని తెలిపారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

వ్యాస పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని, మర్పడగ క్షేత్రంలో ఆదివారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా అమ్మవారికి విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టువస్త్రాలతో అలంకరించి వివిధరకాల కూరగాయలు ఫలపుష్పాలతో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు.తర్వాత వ్యాస పంచక పూజ చేశారు.దేవీ నవావరణ హవనం, పూర్ణాహుతి లలితా సహస్రనామ పారాయణం జరిగాయి.మోహనకృష్ణ శర్మ, వేదవ్యాస శర్మ, త్రిగుళ్ళ విష్ణు, అర్చకులు రంజిత్, తదితరులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు మోహన్ దాస్, గట్టు విఠల్ చీకోటి మల్లికార్జున్ రామచంద్రారెడ్డి, శ్రీశైలం దేవసాని మల్లేశం, మర్యాల రవీందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్



ఆదివారం గురు పౌర్ణమి దినోత్సవ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో లక్ష్మీ ప్రసన్న నగర్‌లో ఉన్న శిరిడి సాయిబాబా దేవాలయంలో ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేశామని గుర్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, చందన రవీందర్, శిరీష రాజు, నాయకులు నవాజ్ మేరా తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏలకు కనీస వేతనాలు రూ.26 వేలు అందించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి

నవ తెలంగాణ - సిద్దిపేట

గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థలో పనిచేస్తున్న ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేల అందించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలోఐకేపీ వీవోఏలా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘంలో గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీవోఏల వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని కోరారు. ప్రతి గ్రామ సంఘంలో ల్యాప్ టాప్ సౌకర్యంతో పాటు, ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించి, జీవో నంబర్ 58ని సవరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పది లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించి, అర్హులైన వీవోఏలను సీసీలుగా పదోన్నతులు కలిగించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ వీవోఏలకు ఒకే రకమైన యూనిఫాం అందించి, సెర్ప్ ఉద్యోగాలుగా గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు అందించాలని కోరారు. ప్రభుత్వం వారితో వెట్టిచాకిరి చేయించుకుంటూ వేతనాలు అందించడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, కనీస వేతనాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివోఏలు, నాయకులు కిష్టయ్య, మహేష్, మల్లేశం, శ్రీనివాస్, పద్మ నికిత, ఎల్ల స్వామి, రవి,స్వప్న, వెంకటలక్ష్మీ, వినోద, శోభ, పద్మ పాల్గొన్నారు



అడుగడుగునా బురదమయం

- కేసీఆర్ నిర్లక్ష్యం గజ్వేల్‌కి శాపం



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బురద రోడ్ల ఉండడం గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ నిర్లక్ష్యమని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధిని స్వయంగా ఆయన పట్టించుకోక మధ్యవర్తికి అప్పగించడంతో ఈ పరిస్థితికి దాపరించిందని స్థానికులు చర్చించుకోవడం కన్పిస్తుంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ జలమయంగా మట్టి రోడ్లు బురద మయంగా మారాయి. దీంతో ప్రజలు గత ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. గత ప్రభుత్వంలో పాలకులు పట్టించుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది.గత ప్రభుత్వంలో పాలకులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం చేయడంతో ఇప్పుడు గజ్వేల్ ప్రజలకు శాపంగా మారింది. మధ్యవర్తి రాజకీయాల వల్ల గజ్వేల్ అభివృద్ధి బురదలో పడ్డ మనిషిగా మారింది.మూడు రోజులుగా కురుస్తున్న మోస్తారు వర్షాలకు మున్సిపల్ తో పాటు గజ్వేల్ మండలంలో పలు గ్రామాల్లో రోడ్లు జలమయంగా మారాయి. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో ఇదే దుస్థితి నెలకొన్నది. సీసీ రోడ్లు ఉన్నప్పటికీ నాణ్యతగా లేకపోవడంతో గుంతల మయంగా మారింది. మోస్తారు వర్షాలకు రోడ్లు దెబ్బతిని నీరు నిలుస్తుంది. అదేవిధంగా మున్సిపాలిటీలో చాలా వార్డులో ఉన్న మట్టి రోడ్లు గుంతలు పడి వర్షం నీరు నిలిచి ప్రమాదకరంగా మారాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారినట్లు ద్విచక్ర వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. మున్సిపాలిటీలో నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ పరిధిలోని 16వ వార్డుల లక్ష్మీ ప్రసన్న నగర్లో అధ్వానంగా మారింది అని చెప్పాలి. ఇక్కడ నివసిస్తున్న ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. చీకటైతే ఏ నీటి గుంటలో పడిపోతామో అని ప్రయాణికులు, ప్రజలు, పాదాచారాలు అంటున్నారు. వర్షం కురిసింది అంటే నడవలేని పరిస్థితి ఉందని గత పదేండ్లుగా ప్రభుత్వం ఎంత చెప్పినా పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ప్రాతినిధ్య వహించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రోడ్డు దుస్థితి మారలేదని చెప్పాలి. మున్సిపాలిటీలో 20 వార్డులు, సుమారు 70 వేల మంది మల్లన్న సాగర్ కలుపుకొని నివాసం ఉంటున్నారు. ప్రజలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రజలు విమర్శిస్తున్నారు. కొత్త ప్రభుత్వంపై ఎన్ని ఆశలు పెట్టుకున్న తీరే అవకాశం కనిపించడం లేదని ప్రజలు భావిస్తున్నారు. స్థానికంగా కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉండటంతో అధికార పార్టీ నాయకులు మున్సిపల్ తో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పెద్దగా పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. గత ప్రభుత్వంలోని కోట్లాది రూపాయలు కేటాయించారని గజ్వేల్‌కు నిధులు ఇవ్వలేమని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో గజ్వేల్ అభివృద్ధి పరిస్థితి ఇక్కడ ప్రజల పరిస్థితి బురదలపడ్డ మనిషిగా మారింది. అధికారం కు వచ్చిన కాంగ్రెస్ ఇప్పటివరకు గజ్వేల్ మున్సిపాలికు నిధులు కేటాయించలేదు. అసెంబ్లీ ఎన్నికల ముందు కోట్లాది రూపాయలు కేటాయించినప్పటికీ కొన్ని నిధులే ఖర్చు చేయగా మిగతా నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత రద్దు చేసింది. ఎన్నికలకు రెండేళ్ల ముందు నిధులు కేటాయించినట్లయితే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రోడ్లన్నీ పూర్తి కావచ్చు. కానీ మధ్యవర్తి రాజకీయాలతో గజ్వేల్ అభివృద్ధిని మధ్యవర్తి బ్రస్టు పట్టించారు. దీంతో గజ్వేల్ ప్రజలకు వర్షాకాలం వచ్చిందంటే ఇబ్బందులు తప్పడం లేదు.పాత నిధులు ఉండగా వాటిని రద్దు చేసినట్లు మున్సిపల్ పాలకవర్గం చెప్పుకొస్తుంది. ఏది ఏమైనా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ తోపాటు మండలంలో అభివృద్ధి విషయం మర్చిపోవాలని ప్రజలు చర్చించుకుంటున్నారు

అజ్ఞాన అంధకారాన్ని దూరం చేసే దీపాలు గురువులు

- అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - సిద్దిపేట

అజ్ఞాన అంధకారాలను దూరం చేసే దీపాలు గురువులని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిద్దిపేట వ్యాస మహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరిగిన గురు పూజోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యాస మహర్షి నుంచి ఎందరో గురువులు మన మనుగడకు దారులు పరిచారని తెలిపారు. గురువులంటే ఉపాధ్యాయులు మాత్రమే కాదని మనకు దిశా నిర్దేశం చేసే ఎవరైనా గురువులేనని తెలిపారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల వికాసంలో గురుపరంపర కొనసాగుతుందని చెప్పారు. గురువుగా ఎదగాలని, గురువులకు అండగా నిలిస్తేనే సమాజ మనుగడ ఉంటుందని తెలిపారు. క్యూబా, ఫిన్లాండ్, జపాన్ తదితర చిన్న దేశాల్లో విద్య పట్ల, గురువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని, ఈ నేపథ్యంలోనే అక్కడి నుంచి ప్రపంచానికి అద్భుతమైన వ్యక్తులు వస్తున్నారని తెలిపారు. భారత దేశం వేద భూమి, ధర్మ భూమి అని చెప్పారని, వివిధ రంగాల్లో అద్భుతాలు చేస్తున్న సామాన్యులు సైతం గురువులని పేర్కొన్నారు. వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. సిద్దిపేట మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిజాయితీగా ఉంటే తల వంచాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఎంచుకున్న రంగం పట్ల అంకితభావంతో పనిచేస్తే అద్భుత ఫలితాలు వస్తాయని అన్నారు. ఆరోగ్యమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ఐక్యంగా పనిచేయాలని సూచించారు. సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ , భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షులు తోట అశోక్ మాట్లాడుతూ సెల్ ఫోన్లు, టీవీలు, పాశ్చాత్య సంస్కృతి వాయు గండాల నుంచి గురువులనే జ్యోతులను రక్షించుకోవాలని కోరారు. వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉత్సవంలో సీనియర్ జర్నలిస్టు కే. అంజయ్య, సిద్దిపేట జిల్లా ట్రస్మ ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, తపస్ రాష్ట్ర నేత శ్రీ నాకర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. గురుపూజోత్సవ సందర్భంగా యోగ, సేవ, రక్తదానం, విద్య , అనాధ ఆశ్రమ నిర్వహణలో విశేష సేవలు అందించిన పెద్ద వెంకటేష్ , ఓర శ్రీనివాస్, దాసరి చంద్రశేఖర్, గడ్డం యాదగిరి, జయ శ్రీ , టి రజిత, వివేకానంద టీచర్స్ అసోసియేషన్ చేర్యాల వారికి వజ్ర పురస్కారాలను అందించారు. యోగ దంపతులు తోట సతీష్ సంధ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిప్ప ప్రభాకర్, మంజుల, ఉమాదేవి పాల్గొన్నారు.

కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు నంగునూరు మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు.రాగల రెండు మూడు రోజులు వర్షాలు కురిసే సూచన ఉందని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ కాలువలు, చెరువులు, వాగులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకూడదని పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఇనుప స్థంభాలు పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోకూడదని చెప్పారు.రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ వైర్లు వంటివి రైతులు తాకకుండా ఉండాలని, చిన్నపిల్లలు బయటికి వెళ్లకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉరుములు, మెరుపులు వచ్చే క్రమంలో రైతులు చెట్ల కింద ఉండకూడదని, ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే రాజగోపాల్ పేట పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తగా ఉండాలి

- మ్యాకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తు వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ సూచించారు. ఆదివారం నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని అయా గ్రామాలలో పెంకుటిండ్లు,పూరి గుడిసెలు, శిథిలమైన ఇండ్లు ఉన్నవారు తాత్కాలికంగా, మరో ఇంటిలోకి మార్చుకోవాలని, మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో ఉన్న స్తంభాల వద్ద నడిచేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇనుప స్తంభాల వద్ద జాగ్రత్తగా ఉండాలని, చిన్నపిల్లలను బయటికి వెళ్లకుండా చూసు కోవాలన్నారు.పురాతనమైన ఇళ్లలో ఉంటే వర్షాకాలంలో మరింత దెబ్బ తినే అవకాశం ఉంటుందని, తగు జాగ్రత్తలు వహించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న పురాతన కట్టడాలు ఇళ్లలోని ప్రజలు గ్రామ అధికారుల సహాయంతో సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని కోరారు.వర్షానికి చిన్న చిన్న కుంటలు,చెరువులోకి భారీగా నీరు చేరుతుండటంతో పెద్దలు తమ పిల్లలను అటువైపు వెళ్ళనివ్వకుండా చూడాలని సూచించారు.తడిసిన విద్యుత్ మీటర్లను ముట్టుకోవద్దని, స్విచ్ బోర్డులను తకావద్దని పొడిగా ఉన్న చిన్న కర్రతో లేదా ప్లాస్టిక్ వస్తువుతో స్విచ్‌లను వేయాలన్నారు.

నంగునూరులో భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం



నవతెలంగాణ-నంగునూరు

అల్పపీడన ద్రోణి ప్రభావంతో రెండు మూడు రోజుల నుంచి నంగునూరు మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.ఆదివారం ఉదయం నంగునూరు మండలంలో భారీ వర్షం కురిసింది. పలు గ్రామాల్లో వర్షంతో మట్టి రోడ్లు చిత్తడిగా మారాయి. రెండు రోజుల నుంచి కురస్తున్న వర్షాల వల్ల శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉండకూడదని రెవెన్యూ అధికారులు వెల్లడించారు.నాటు వేసిన పొలాల్లోకి వర్షం నీరు చేరింది. ఇంకా రెండు రోజులు ఇలాగే కొనసాగితే నాటు మురుగు పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పత్తి తదితర పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని తెలియజేశారు.నాటు వేసిన పొలాల్లో నీరు నిల్వ ఉంచకూడదని వ్యవసాయ అధికారులు తెలిపారు. వర్షాకాలం ప్రారంభం నుంచి ఈ రెండు మూడు రోజుల నుంచి కురిసిన వర్షం పెద్దదిగా నమోదైంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.నంగునూరు మండలం దర్గపల్లి శివారులో చెక్ డ్యాం పై కల్వర్టు పనులు కొనసాగుతున్నాయి. దర్గపల్లి నుంచి చిన్న కోడూరు మండలానికి వెళ్లేందుకు తాత్కాలికంగా పైపులు వేసి రోడ్డు వేశారు.ఆ రోడ్డు తెగి పోయే ప్రమాదం ఉంది.మెదక్ - ఎల్కతుర్తి జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నాయి.సిద్దిపేట నుంచి నంగునూరు మండలం గుండా ఈ రహదారి పనులు మందకొడిగా సాగుతున్నాయని ప్రయాణికులు తెలియజేశారు. నంగునూరు మండలం ముంద్రాయి శివారు ప్రాంతం నుంచి రాజగోపాల్ పేట, పాలమాకుల, బద్దిపడగ వరకు కల్వర్టు పనులు, బ్రిడ్జి నిర్మాణం కోసం పనులు మందకొడిగా సాగుతోంది.రోడ్డు ప్రక్కన నుంచి వాహనాలు వెళ్లేందుకు తాత్కాలికంగా రోడ్డు వేశారు.ఇది వర్షాలతో తెగిపోయే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ పనుల్లో ఉన్న కూలీలు భారీ వర్షాల వల్ల ఇంటిముఖం పట్టారు.

ప్లే స్కూళ్ళుగా మార్చే ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకోవాలి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ- గజ్వేల్

అంగనవాడీలను ప్లే స్కూళ్ళుగా మార్చి మూడవ తరగతి వరకు అక్కడే చదువుకొవాలనే ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకొవాలని, దాని వల్ల ప్రథమిక పాఠశాలలు తీవ్రంగా నష్టపొయే ప్రమాదమున్నదని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఒక వైపు ప్రభుత్వ పాఠశాలలో నర్సరి, ఎల్ కేజి, యూకేజీ(ప్రీప్రైమరీ) లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలో విద్యర్థులు ఎటా తగ్గుతున్నారన్నారు.ఉన్న ఊళ్ళోనే చదువుకుంటే సౌకర్యవంతంగా ఉంటది గనుక ప్లే స్కూళ్ళ తరహలో అంగనవాడీలను తీర్చిదిద్దుతా అక్కడే ఒక్క టీచర్‌ను కేటాయించి మూడవ తరగతి వరకు అక్కడే చదువుకొని నాలుగవ తరగతి నుంచి 12 వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ళ తరహలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పడం బాగు లేదన్నారు. ముఖ్యమంత్రి సమీక్ష సమావేశంలో ప్రకటించడం పట్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పరిస్థితి అగమ్యగొచరంగా మారే ప్రమాదమున్నదన్నారు.ముఖ్యంగా అంగనవాడీలకు విద్యాశాఖతో సంబంధం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసీడీఎస్) పథకం కింద అంగన్వాడీలు పనిచేస్తూ శిశు సంక్షేమ శాఖ పరిదిలో ఉంటాయి అన్నారు.ఈ విదానం గనుక అమలైతే పిల్లల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్ళే అవకాశాలు ఉన్నాయని దీంతో ప్రభుత్వ బడులు మూతపడే అవకాశం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకునే నిర్ణయంతో పేద మధ్యతరగతి పిల్లల పరిస్థితి అధ్వానంగా మారి చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ప్రతిపాదనలు విరమించుకోవాలన్నా రు.ఈ కార్యక్రమం లో రాజు, బాను, పాల్గొన్నారు.

పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలి

- రింగ్ రోడ్డు, కోట మైసమ్మ రోడ్డు పూర్తిచేయాలి
- బస్టాండ్ పనులను పూర్తి చేయాలి
- ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవ తెలంగాణ- గజ్వేల్

గత ప్రభుత్వంలో నిధులు కేటాయించి 75శాతం పనులు పూర్తి చేశామని మిగతా 25శాతానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ కోట్లాది నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేశారని కొన్ని మిగిలిపోయినట్లు వాటిని పూర్తి చేయవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ చుట్టూ 23 కిలోమీటర్ల రింగ్ రోడ్ ఉండగా అందులో 90 శాతం రింగ్రోడ్ పూర్తయిందని ఇంకా రెండు మూడు చోట్ల లింకులు ఉన్నాయని వాటికి నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని కోరారు. రింగ్ రోడ్డు పూర్తి అయితే గజ్వేల్ పట్టణంలో పూర్తిగా ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా దృష్టి పెట్టాలని చెప్పారు. ట్రాఫిక్ తో గజ్వేల్ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని రింగురోడ్ పూర్తయితే పూర్తిగా ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. అదేవిధంగా ఇంద్ర పార్క్ నుంచి కోట మైసమ్మ రోడ్డు దాదాపు పూర్తయినప్పటికీ స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి మురికి నీరు పోవడానికి కాలువ లేకపోవడం వల్ల అక్కడ ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని చెప్పారు. మురికి కాలువ నిర్మాణం పూర్తి చేయాలని కాలువ నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేక స్థలం ఇవ్వాలని కోరారు. గజ్వేల్, ప్రజ్ఞాపూర్ పట్టణంలో బస్టాండులు 70శాతం పూర్తయినని మరో ముప్పై శాతం పనులు ఉన్నాయని వాటికి నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలో ప్రయాణికులు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు బస్సుల కోసం వర్షంలో నిలబడే పరిస్థితికి వచ్చిందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి బస్టాండ్లను పూర్తి చేయాలని కోరారు. ప్రజాసంక్షేమము కోరే అభివృద్ధి పనులను ముందుగా పూర్తి చేయాలని చెప్పారు. వెంటనే వృద్దులకు వికలాంగులకు, వితంతులకు బీడీ కార్మికులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలో బాగానే ఇంకా 13 హామీలు ఉన్నాయని వాటిని వెంటనే అమలు ఆరు గ్యారెంటీలో బాగానే ఇంకా 13 హామీలు ఉన్నాయని వాటిని నెరవేర్చాలన్నారు.

జూదరుల అరెస్టు, నగదు స్వాధీనం

- రూ.37,500 స్వాధీనం
- 6 మొబైల్ ఫోన్లు, రెండు కార్లుసీజ్



నవ తెలంగాణ - కొండపాక

కుకునూర్ పల్లి మండలం మంగోల్ గ్రామంలో జూదరులు జూదం ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేశారు. గ్రామానికి చెందిన యెల్లు శ్రీనివాస్ రెడ్డి ఇంటిలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో తొగుట సీఐ లతీఫ్ కుకునూరుపల్లి, ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి వెళ్లి ఇంటిపై రైడ్ చేసి అరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుంచి రూ.37,500 నగదు, 6 మొబైల్ ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. జూదం ఆడిన ఆడిన వారిలో మంగోల్ గ్రామానికి చెందిన ఎస్.డి షాహిద్, ఎస్ డి అంబేద్, యెల్లు నారాయణరెడ్డి, లగిశెట్టి రవీందర్, దాసరి బాబు, ముషం నాగరాజులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా తొగుట సీఐ లతీఫ్ మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్‌లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం, మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

గజ్వేల్ రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ అధ్యక్షులుగా తుమ్మ కృష్ణ

నవతెలంగాణ-మర్కుక్



రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ సెంట్రల్ నూతన అధ్యక్షులుగా ఎర్రవల్లి గ్రామానికి చెందిన తుమ్మ కృష్ణను శనివారం రాత్రి ఎన్నుకున్నారు.ఈసందర్భంగా రోటరీక్లబ్ మాజీ గవర్నర్ హనుమంతరెడ్డి, నూతన అధ్యక్షుడిగా తుమ్మ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రమణా కర్ తోపాటు కార్యవర్గ సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్ర మంలో లోక్ సత్తా రాష్ట్ర సమన్వయకర్త బండారు రామ్మోహన్ రావు, రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ నరసింహ యాదవ్, అసిస్టెంట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఎకనామికల్ డెవలప్మెంట్ అధ్యక్షులు రమణ, రిజినల్ కల్చరల్ అధ్యక్షులు చంటి, మాజీ అధ్యక్షులు పాండరి,,అసిస్టెంట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, మాజీ అసిస్టెంట్ గవర్నర్ హరిశంకర్, రోటరీ క్లబ్ లో నూతన సభ్యత్వం తీసుకున్న సభ్యులు, తదితరులున్నారు

ఆర్యవైశ్య భవన్ అధ్యక్షులుగా రాజేశం ఎన్నిక

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌కు ఆదివారం జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా అయిత బాల్ రాజేశం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వైకుంఠం తెలిపారు. ఈ సందర్భంగా వైకుంఠం మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా పోశెట్టి శ్రీకాంత్, కోశాధికారిగా గంప కృష్ణ మూర్తి, ఉపాధ్యక్షులుగా చింత ప్రసాద్, కొత్తూరు అశోక్, సహాయ కార్యదర్శులుగా జూలూరి శ్రీనివాస్, చకిలం రవి ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందించారు.



కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో కలిసి ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి, మల్లన్న ప్రతిమను అందించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వాన జల్లులతో తడుస్తున్న నేల

- జిల్లాలో సగటున 22.4 మిమీ వర్షపాతం





నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లావ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానజల్లులతో జిల్లా తడిసి ముద్దయింది. తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా జన జీవనం స్తంభించి, ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారి, వ్యాపార సంస్థలు వెలవెలబోతున్నాయి. లోతట్టు ప్రాంతాలతో పాటు, రహదారి గోతుల్లో వర్షపు నీరు నిలిచి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

జిల్లాలో 22.4 మీమీ వర్షపాతం నమోదు...



జిల్లా వ్యాప్తంగా 581.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, సగటున 22.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అత్యధికంగా మద్దూరు మండలంలో 44 మి.మీ వర్షపాతం నమోదు కాగా వర్గల్ మండలంలో అత్యల్పంగా 11.6 మి.మీ వర్షపాతం నమోదైంది. దుబ్బాక మండలంలో 19.4 మి మీ, సిద్దిపేట రూరల్ మండలంలో 16.8 మి మీ, చిన్నకోడూరు మండలంలో 15.6 మిమీ, బెజ్జంకి మండలంలో 18.4 మిమీ, కొహెడ మండలంలో 43.0 మిమీ, హుస్నాబాద్ మండలంలో 30.2 మిమీ, అక్కన్నపేట మండలంలో 34.4 మిమీ, నంగునూరు మండలంలో 24.6 మిమీ, సిద్దిపేట అర్బన్ మండలంలో 16.0 మిమీ, తొగుట మండలంలో 24.4 మిమీ, మిరుదొడ్డి మండలంలో 14.2 మిమీ, దౌల్తాబాద్ మండలంలో 22.0 మిమీ, రాయపోల్ మండలంలో 16.2 మిమీ, ములుగు మండలంలో 17.6మిమీ, మర్కూక్ మండలంలో 16.8మిమీ, జగదేవ్‌పూర్ మండలంలో 18.4మిమీ, గజ్వేల్ మండలంలో 12.4మిమీ, కొండపాక మండలంలో 25.0 మిమీ, కొమురవెల్లి మండలంలో 22.2 మిమీ, చేర్యాల మండలంలో 26.4మిమీ, నారాయణరావుపేట మండలంలో 14.2 మిమీ, దుల్మిట్ట మండలంలో 31.2 , అక్బర్ పేట భూంపల్లి మండలంలో 19.8 మిమీ, కుకునూరుపల్లి మండలంలో 27.0 మిమీ వర్షపాతం నమోదైంది.

ఎన్ని రోజులు ఈ వాన...

మరికొన్ని రోజులు ఈ వాన కురుస్తుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం మూలంగా వ్యవసాయం చేసుకోవడానికి అనుకూలంగా ఉండకపోవడంతో ఎన్ని రోజులు ఈ వాన పడుతుందో అని రైతులు అనుకుంటున్నారు. ఈ వర్షాల మూలంగా పాతబడ్డ ఇండ్లలో ప్రజలు నివసించకూడదని అధికారులు సూచిస్తున్నారు.

రుణమాఫీ పై విమర్శలు మానుకోవాలి

- గజ్వేల్ మహేష్

నవతెలంగాణ- గజ్వేల్



రైతు రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు మానుకోవాలని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రూ.లక్ష రైతు రుణమాఫీకి ఐదు ఏండ్లు చేశారని గుర్తు చేశారు. ఈ విషయం గత ప్రభుత్వంలో పనిచేసిన ప్రజాప్రతినిధులకు నాయకులకు తెలిసి మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి లక్ష వరకు ఉన్న రుణమాఫీని చేసిందని దీని అభినందించాలని అన్నారు. ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరుగుతుందని సిద్దిపేట జిల్లా ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామాకు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ మాటలు చెప్పడం కాదని చేసి చూపిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమం కొనసాగుతుందన్నారు.

పట్టణ అధ్యక్షుడుగా పేరు మార్పు పై అభ్యంతరం



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా తానే కొనసాగుతున్నానని కొన్ని పత్రికలు కావాలని తప్పుగా ప్రచురించినట్లు గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు అన్నారు. ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా చాలా రోజుల నుండి తానే కొనసాగుతున్న అని అయితే శనివారం ప్రచురమైన పత్రికల్లో మరో నాయకుడి పేరు వచ్చిందని పేర్కొన్నారు. దయచేసి మీడియా మిత్రులు పార్టీలో అయోమయానికి గురి చేయవద్దని పేర్కొన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి నాయకత్వంలో పనిచేస్తానని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నాగరాజు, ఫారుక్ జానీ, ప్రేమ్ కుమార్, ఉప్పల ప్రవీణ్ కుమార్, కప్పు భాస్కర్, కర్ణాకర్, సతీష్, లివన్ రెడ్డి, టిల్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని దీకొండ మైసమ్మ దేవాలయంలో, ఇతర దేవాలయాలలో బోనాల ఉత్సవా లను ప్రజలు ఘనంగా నిర్వహిం చారు. డప్పు చప్పుళ్ళ మధ్య మహిళ లు ఇంటి వద్ద నుంచి బోనాలను అలంకరించుకొని, అమ్మవారి ఆలయాల వద్దకు తీసుకువచ్చి నైవేద్యం సమర్పించారు. బైండ్ల వారు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కేవీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వంశీధర్ రావు దికొండ మైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు.

యోగ శిక్షణ గురువుకు సన్మానం



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని ధర్మ యోగ శిక్షణ గురువును మున్సిపల్ వైస్ చైర్మెన్ ఐలేని అనిత ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం ద్వారా అనేక రోగ సమస్యలు రాకుండా చేసుకోవచ్చున్నారు. నిజ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిత్తారి పద్మ, వాల్ల సుప్రజ, బోజు రమాదేవి, సుచిత్ర, శ్రీదేవి, కన్యాకుమారి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలంలోని కొత్త పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులందరూ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గీత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 జూన్ 28 వ తేదీ వరకు కొత్తగా పట్టా పాసుబుక్ బుక్‌లు వచ్చిన రైతులు 18 నుంచి 59 ఏళ్లు గల వారు అందరు రైతు భీమా కొరకు దరఖాస్తూ చేసుకోవాలని కోరారు.రైతు బీమాకు కావలిసిన పత్రాలు రైతు బీమా దరఖాస్తూ పత్రం, రైతు పట్టా పాసు బుక్, రైతు ఆధార్ కార్డ్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లు జత చేయాలని పిలుపునిచ్చారు. రైతు బీమా కొరకు చివరి తేదీ 2024 ఆగష్టు 05, నామిని వయస్సు 18 ఏళ్లు నిండి ఉండాలని చెప్పారు. రైతు భీమా కలిగి ఉన్న రైతులు వారి బీమాలో ఎమన్నా తప్పులు ఉన్న సవరించుకోవాలని కోరారు.రైతులు సవరించుకోవలసినవి. రైతు ఇంటి పేరు, రైతు పేరు, రైతు తండ్రి పేరు, ఆధార్ కార్డు ప్రకారం ఉన్నాయా చూసుకోవాలని సూచించారు.ఈ మధ్య కాలంలో పుట్టిన తేదీలు ఆధార్ కార్డులో మార్చబడిన వారు రైతు బీమాలో సవరించుకోవాలన్నారు.నామిని ఇంటి పేరు, పేరు, వయస్సు ఆధార్ పరంగా ఉన్నాయా చూసుకోవాలన్నారు.వీటిలో ఇలాంటి మార్పులు చేసుకున్న రైతులు ఎవరన్నా ఉంటే వారి వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి సవరించుకోవాలని కోరారు.సవరణలకు చివరి తేదీ 2024 జులై 30. సవరణ కొరకు కావలిసిన పత్రాలు రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు తీసుకొని మీ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ-తొగుట

రైతులు రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం మండల రైతులు కొత్తగా జూన్ 28వ తేదీ వరకు పట్టా దార్ పాస్ బుక్ పొంది, 18 నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన రైతులు రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆయా క్లస్టర్ పరిధిలో విస్తరణ అధికారుల వద్దకు వెళ్ళి రైతు పట్టాదార్ పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం జిరాక్స్ పత్రాలు ఆగష్టు 5 తేదీ లోగ వ్యవసాయ విస్తరణ అధికారులకు అందచేయలని సూచించారు.

నవ తెలంగాణ - కొండపాక

అర్హులైన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని ప్రియదర్శిని తెలిపారు. కొత్త పట్టాదారు జూన్ 28 వరకు పట్టా బుక్కు వచ్చిన వారికి ఇంతవరకు రైతు బీమా చేసుకోలేకపోయిన వారు రైతు బీమా చేసుకోవాలని తెలిపారు. బీమా చేసుకున్న రైతులు బీమా లో మార్పులు చేర్పులు ఆధార్‌లో లేదా నామిని చనిపోతే మార్పుల కొరకు జూలై 30 తేదీ లోపల చేసుకోవాలన్నారు.18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్న రైతులు మాత్రమే బీమా చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ-నంగునూరు

కొత్త పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, సాయివర్మలు కోరారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు.జూన్ 28 వరకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 59 ఏళ్ల రైతులు మాత్రమే అర్హుల న్నారు. అలాగే ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులు ఏమైనా మార్పులు ఉన్నా లేక మీ నామినిని మార్చాలనుకున్న క్లస్టర్ కార్యాలయాల్లో కలవాలన్నారు

నవతెలంగాణ-అక్కన్నపేట



రైతు బీమాకు దరఖాస్తు చేసుకొనని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అక్కన్నపేట ఏఈఓ సబిహా అన్నారు. ఆదివారం ఆమె రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 28 లోపు పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులు, రైతు బీమా కోసం ఆగస్టు 5వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 1965 ఆగస్టు 14 నుంచి 2006 ఆగస్టు 14 రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతు బీమాకు పట్టా పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ జిరాక్స్, నామిని ఆధార్ జిరాక్స్, దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నవతెలంగాణ-మద్దూరు



రైతు బీమా దరఖాస్తు చేసుకొనని రైతులు వెంటనే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని, రైతు బీమాను రైతుల సద్వినియో గం చేసుకో వాలని. మద్దూ రు ఏవో రామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు, దూల్మిట్ట మండలాలలో రైతు బీమా లేని రైతులు జూన్ 28వ తేదీ లోపు పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులు. రైతు బీమా కోసం ఆగస్టు 8వ తేదీ లోపున దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 59 ఏళ్ల రైతులు మాత్రమే రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.రైతు బీమాకు కావలసిన వి.అప్లికేషన్ ఫామ్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ జిరాక్స్, నామిని ఆధార్ జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పంటలకు మద్దతు ధర చట్టంపై పార్లమెంటులో చర్చించాలి

- ఎంపీ డాక్టర్ మల్లు రవికి ఎస్‌కేయం వినతి



నవ తెలంగాణ- మిరుదొడ్డి

పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) సీ2 ప్లస్ 50 శాతం ప్రాతిపదికన ఇచ్చేందుకు చట్టబద్ధత కల్పించాలని, పంటలను గ్యారెంటీగా సేకరించాలని, కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని నాగర్‌కర్నూల్ యంపి డాక్టర్ మల్లు రవిని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) రాష్ట్ర కన్వీనర్ పశ్యపద్మ, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్‌లు ఎంపీ నివాసంలో కలిసి ఆదివారం వినతిపత్రాన్ని అందించారు. కేంద్ర ప్రభుత్వ హామీల పై పార్లమెంటులో నిలదిస్తామని ఎంపీ డాక్టర్ మల్లు రవి హామీ ఇచ్చారని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా పి.శంకర్, బి.ప్రసాద్ లు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై పార్లమెంట్‌లో మాట్లాడాలని కోరారు. అన్ని పంటలకు గ్యారెంటీ సేకరణతో సీ2 ప్లస్ 50 శాతంతో కూడిన ఎంఎస్‌పీ చట్టబద్ధంగా హామీ ఇవ్వాలి అన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణభారం నుంచి విముక్తి కల్పించి రైతు ఆత్మహత్యలకు ముగింపు పలకడానికి సమగ్ర రుణమాఫీ చెల్లించి, విద్యుత్ రంగం ప్రయివేటీకరణ ప్రిపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని ప్రభుత్వ రంగం కింద అన్ని పంటలకు, పశుపోషణకు సమగ్ర బీమా కవరేజీ ఇవ్వాలని కోరారు. రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల పీఎంఎఫ్‌బీవై పథకాన్ని సవరణ చేయాలని డిమాండ్ చేశారు.రైతులు, వ్యవసాయ కార్మికులందరికీ నెలకు రూ.10 వేలు చొప్పున పెన్షన్ ఇవ్వాలన్నారు. భూసేకరణ, పునరావాస చట్టం-2013ను అమలు చేసి, దేశం అంతటా ప్రతి ఏడాది భూమి మార్కెట్ రేటును సవరించాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ రంగం ప్రాజెక్టుల కోసం అక్రమంగా సేకరించడం వల్ల భూమిని కోల్పోయిన వారందరికీ తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.బుల్డోజర్ రాజ్‌కు ముగింపు పలకాలని, ముందస్తు పునరావాస ఏర్పాట్లు చేయకుండా మురికివాడల, నివాసాల కూల్చివేతను ఆపాలన్నారు. వ్యవసాయంలో కార్పొరేటీకరణ ఆపి, వ్యవసాయ ఉత్పత్తి, వాణిజ్యంలో బహుళజాతి కంపెనీలు వద్దని, వ్యవసాయంపై డబ్ల్యూటీఓ ఒప్పందం నుంచి ఇండియా బయటకు రావాలని కోరారు.ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, విద్యుత్, నీటిపారుదల, పెట్రోలియం ఉత్పత్తులు, యంత్రాలు, ట్రాక్టర్లు వంటి వ్యవసాయ ఇన్‌పుట్‌లపై జీఎస్‌టీ ఆపాలన్నారు.. రాజ్యాంగంలోని సమాఖ్య సూత్రాల ప్రకారం పన్ను విధించే రాష్ట్ర ప్రభుత్వాల హక్కును నిర్ధారించడానికి జీఎస్‌టీ చట్టాన్ని సవరించాలన్నారు. జీడీపీలో తగిన వాటాతో వ్యవసాయం కోసం ప్రత్యేక కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని,కేంద్ర ప్రభుత్వంలో సహకార మంత్రిత్వశాఖను రద్దు చేయాలని,రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా సహకారాన్ని రాష్ట్ర అంశంగా ఉంచాలన్నారు. ఉత్పత్తి వర్గాల్కెన రైతులు, కార్మికుల ఖర్చుతో కార్పొరేట్ వర్గ ప్రయోజనాల కోసం అధికార కేంద్రీకరణను ప్రోత్సహించే బదులు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు మద్దతు ఇవ్వాలన్నారు. వన్యప్రాణుల ముప్పు కోసం శాశ్వత పరిష్కారాన్ని నిర్ధారించాలని, ప్రాణ నష్టానికి పరిహారంగా రూ.1 కోటి, పంటలు, పశువుల నష్టానికి తగిన పరిహారం అందించాలని, లఖింపూర్ ఖేరీ అమరవీరులతో సహా చారిత్రాత్మక రైతుల పోరాట అమరవీరుల కుటుంబాలకు పరిహారం అందించాలన్నారు. రైతుల పోరాటానికి సంబంధించిన అన్ని కేసులనూ ఉపసంహరించుకోవాలన్నారు. 736 మంది రైతు అమరవీరుల స్మారకార్థం సింగు, టిక్రీ సరిహద్దుల్లో అమరవీరుల స్మారకాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు

మున్సిపల్ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు

నవ తెలంగాణ - సిద్దిపేట



వర్షాకాలం దృష్ట్యా గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో సిద్దిపేట ప్రజలకు ఇబ్బంది లేకుండా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు సూచించారు. ఆదివారం ఆమె కమిషనర్ ప్రసన్న రాణి, మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులందరు తప్పకుండా వార్డు కౌన్సిలర్లతో కలిసి ప్రతి వార్డులో పర్యటించాలని, వార్డులో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులందరు ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) సమస్యలు వస్తే వెంటనే వాటిని పబ్లిక్ హెల్త్ అధికారులు పరిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. వర్షాకాలం కాబట్టి పట్టణంలోని ప్రతి మ్యాన్‌హోల్ పై కప్పులను ఉండేటట్లు యూజీడీ అధికారులు, సిబ్బంది పరిశీలించాలని సూచిం చారు.పట్టణ ప్రజలు చెరువులు, కుంటలు, పెద్ద పెద్ద డ్రైనేజీ నాళాల వద్దకు ఎవరు వెళ్లకూడదని, పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఏదైనా సమస్య వస్తే వెంటనే సిద్దిపేట బల్దియాలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నెంబర్ 9505507248కి ఫోన్ చేయాలని సూచించారు.

అమ్మవారి దయతో ప్రజలు సంతోషంగా ఉండాలి

నవ తెలంగాణ- రాయపోల్



ఆషాడ మాసం వచ్చిందంటే గ్రామదేవతలకు బోనాలు, బండ్ల ఊరేగింపులతో గ్రామాలలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించి అమ్మవారులకు మొక్కులు చెల్లించుకుంటారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ కోరుకుంటారు.రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో ఆదివారం మహంకాళి అమ్మవారికి బోనాల ఉత్సవాలు నిర్వహించారు. గ్రామంలో ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలందరూ కలిసి ఉత్సాహంగా నిర్వహించే మహంకాళి బోనాల ఉత్సవాలకు గ్రామస్తులందరూ ఉల్లాసంగా పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారు. పిల్లాపాపలతో కుటుంబ సభ్యులందరూ సంతోషంగా ఉండాలని రైతులు పండించే పంటలు సమృద్ధిగా పండి రైతులకు లాభాలు చేకూరాలని వర్షాలు సమృద్ధిగా కురుస్తూ చెరువులు, కుంటలు నిండి జలకళ సంత రించుకోవాలని ప్రజలు మహంకాళి అమ్మవారిని కోరుకున్నారు. ఉత్సవాలలో బేగంపేటతో పాటు అప్పాయిపల్లి, ఎల్కల్, నర్సంపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా బోనాల పండుగ నిర్వహించుకున్నారు.

గణేష్ జ్యువెలర్స్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ఆదివారం గజ్వేల్ లో గణేష్ జ్యువెలర్స్ షాప్‌ను సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్, బీఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, నమ్మకమైన పసిడిని అందజేస్తూ వ్యాపారం అంచలం చెలుగా ఎదగాలని, వ్యాపారంలో ఎంతో ముందుకు వెళ్లాలని ఆ భగవంతుని కోరుకుంటు న్నామన్నారు. ఏ వ్యాపారం చేసిన నాణ్యత, నమ్మకం అనే ప్రమాణాలతో ముందుకు వెళ్ళితే రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అవరోధిస్తారన్నారు. ప్రతి ఒక్కరికి గణేష్ జ్యువెలర్స్ అంటే నమ్మకానికి, నాణ్యతకు చిరునామాగా పేరుగాంచాలన్నారు. యజమాని ప్రజలకు స్నేహభావంగా ఉండి వ్యాపారాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, మున్సిపల్ కౌన్సిలర్లు చందన రవి, శిరీష రాజు, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మెన్ గాడిపల్లి బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయరా?

- సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఉమేష్ యాదవ్

నవతెలంగాణ -గజ్వేల్



గత ప్రభుత్వంలో సీఎం సహాయనిధి కోసం ఆసుపత్రికి సంబంధించిన డాక్యుమెంట్లు అందించిన ఇప్పటి వరకు సహాయ నిధి రాలేదని, చెక్కులు పంపిణీ చేయరా? అని సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఉమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మల్లన్న సాగర్ పరిధిలోని వివిధ గ్రామాల చెందిన వ్యక్తులు ఆరోగ్య సమస్యలపై ఆసుపత్రికి వెళ్ళగా వాటి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారని, కానీ ఇప్పటివరకు చెక్కులు రాలేదని అన్నారు. ఈ విషయంలో గత ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన మల్లన్న సాగర్ కాలనీకి చెందిన నాయకులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కులను అందించాలని కోరారు. ఎన్నికల తర్వాత రాజకీయాల అవసరం లేదని పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి చెక్కులను పేదలకు అందించేలా చూడాలని కోరారు. కాగా సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయకుండా కొందరి వద్ద ఉన్నట్లు తెలుస్తుందని ఈ విషయంలో కుటుంబాలకు పంపిణీ చేయాలని కోరారు.

రావురుకులలో రైతు రుణమాఫీ సంబరాలు

- బండి శివకుమార్

నవతెలంగాణ -సిద్ధిపేటరూరల్



ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రావురుకుల గ్రామంలో దేశానికి ఆదర్శంగా రైతు రుణమాఫీ నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేసి, సంబరాలు నిర్వహించారని సిద్దిపేట జిల్లా అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బండి శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ హామీని అమలు చేసి మొదటి విడతగా రూ.లక్ష రుణమాఫీ చేసి ఆగస్టు 15వ తేదీ లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని అన్నారు. రుణమాఫీ చేస్తే అసెంబ్లీ సాక్షిగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేస్తానని చెప్పి ఇప్పుడు మాట మారుస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతన్నలకు ఒక్క పైసా కూడా రుణమాఫీ జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే రైతన్నలకు రుణమాఫీ అండగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోడ పరశురాములు, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, పేర్మనీ అశోక్, కొమ్ము రాజు, నీరటి రాము, రైతులు రామిరెడ్డి, రామలింగారెడ్డి, వెంకట్, పాల్గొన్నారు.